నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 26, నవంబర్ 2023 16 పేజీలు




# ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే.జెండగే



16లో...







## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో

# వెబ్ కాస్టింగ్

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల పరిశీలన

ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎన్నికల్లో భాగంగా జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ప్రక్రియకు అధికారులు అధిక ప్రాధాన్యత కల్పించారు. ఈ మేరకు వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లపై తీసుకోవాల్సిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్, పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లాలోని 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 30న పోలింగ్ జరగనున్న సందర్భంగా లోపలి భాగంలో 667 వెబ్ కెమెరాలు, బయటి ప్రాంతాల్లో 222 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలోని 151 పోలింగ్ కేంద్రాల్లో లోపల, బయట 39 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. 2లో..



## తెలంగాణలో కుటుంబ పాలనను అంతమొందించాలి : కేంద్ర మంత్రి అమిత్‌షా

చౌటుప్పల్, నవంబర్ 25 ప్రభాతవార్త : అవినీతి బిఆర్ఎస్ కుటుంబ పాలనను అంతమొందించేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని కేంద్ర హోం శాఖా మంత్రి అమీత్‌షా పిలుపునిచ్చారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన తంగడపల్లి నుంచి చౌటుప్పల్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2వ పేజీలో...

# బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి

- బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా



హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సిఎం చేస్తామని బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన బిజెపి సకలజనుల విజయసంకల్పసభలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహకారం, పథకాలతోనే తెలంగాణలో అభివృద్ధి జరిగిందని కేంద్రం ఇస్తున్న నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ పేదలకు కేంద్రం సంక్షేమ పథకాలు అందకుండా చేస్తుందని ఆయన విమర్శించారు. 2లో..

# అదుపుతప్పి బస్సు బోల్తా

- వివాహవేడుకలకు హాజరై వస్తుండగా ప్రమాదం
- ఒకరు మృతి, పది మందికి తీవ్ర గాయాలు

చింతపల్లి ప్రభాతవార్త: చింతపల్లి మండలంలో లగ్జరీ బస్సు అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కుంట్లూరు, హయత్ నగర్‌కు చెందిన వారు గుంటూరు జిల్లా వినుకొండ పెళ్లికి హాజరై తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌కి వెళుతున్న తరుణంలో ప్రైవేట్ లగ్జరీ బస్సు అదుపు తప్పి చింతపల్లి మండల కేంద్రం నాగార్జున సాగర్ - హైదరాబాద్ హైవే లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద రోడ్డుపై బోల్తా పడింది. 2లో..



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

మొదటి పేజీ తరువాయి

తుంగతుర్తి నియోజకవర్గంలో లోపల 189, బయట 70 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో లోపల 172, బయట 59 వెబ్ కెమెరాలు అమర్చనున్నారు. అదే విధంగా కోదాడ నియోజకవర్గంలో లోపల 155, బయట భాగంగా 54 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మొత్తంగా 889 వెబ్ కెమెరాలను ఏర్పాటు చేసే దిశగా అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. సంబంధిత ఏజెన్సీలతో సత్వర ఏర్పాట్లకు అధికారులు ఆదేశించారు. 667 కెమెరాల వెబ్ కాస్టింగ్ జిల్లా ఎన్నికల అధికారి, ఆర్‌వోల పరిధిలో ఉంటుంది. 222 వెబ్ కెమెరాల కాస్టింగ్ పోలీస్ శాఖ పరిధిలో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఆయా నియోజకవర్గాల్లో ముందస్తుగా బిఎల్‌వోలకు వెబ్ కాస్టింగ్‌పై మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. సమస్యాత్మక, ఇతర పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ పటిష్టంగా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా సూర్యాపేటలోని ఎసీ వ్వ ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా శనివారం కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక పరిశీలించారు. ఉద్యోగులు వినియోగించుకున్న ఓటు హక్కు సరళిని వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది, పీవో, ఏపీవో, ఓపీవో, సూక్ష్మ పరిశీలకుల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను వారు పరిశీలించిన అనంతరం ఏర్పాట్ల విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు భాద్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాహుల్ హెగ్డే




పేర్కొన్నారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి గావించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సూర్యాపేటలో వ్యవసాయ మార్కెట్ గోడౌన్స్‌లో ఏర్పాటు చేసిన సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను శనివారం కలెక్టర్ వెంకట్రావ్ పరిశీలించారు. పార్కింగ్, భద్రత అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కౌంటింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల లోపల, బయట సీసీ కెమెరాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద లైటింగ్, బారికేడ్లు, మీడియా సెంటర్లలో అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఈ నెల 30న పోలింగ్ నిర్వహించనున్నందున జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో తలమునకలైంది. ఎక్కడా కూడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# భార్యను హతమార్చిన భర్త అరెస్టు

**మాడ్గులపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

ఈనెల 23వ తేదీన మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన అవిరెడ్ల రమణ హత్య కేసులో నిందితుడైన ఆమె భర్త అవిరెడ్ల నాగయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని మిర్యాలగూడ రూరల్ సిఐ పి.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన అవిరెడ్ల నాగయ్య అతని భార్య అవిరెడ్ల రమణ గత కొంతకాలంగా తిప్పర్తి మండలం కేశరాజుపల్లి జీతం ఉండేవారు అని భార్యభర్తల మధ్య ఉన్న కుటుంబ గొడవలతో రోజు కొట్టేవాడు అని ఈ విషయమై గత మూడు నెలల క్రితం మృతురాలు అవిరెడ్ల రమణను బాగా కొట్టి తల్లిగారి ఇంటికి పంపేశాడు. 20రోజుల క్రితమే పెద్దమనుషులు సర్ధిచెప్పగా మృతురాలు అవిరెడ్ల రమణను తిరిగి తన స్వంత గ్రామమైన ఆగామోత్కూర్‌కు వచ్చి ఉంటుండగా మృతురాలు అవిరెడ్ల రమణతో నిందితుడు అవిరెడ్ల నాగయ్య చిన్నచిన్న విషయాలతో గొడవపడి కొడుతుండేవాడు. ఈనెల 23న ఇంట్లో ఉన్న రమణ తన భర్తకు నూనె ప్యాకెట్ తెమ్మన్న విషయంలో మృతురాలు రమణతో బాగా గొడవపడి ఆమెను చంపాలన్నంతగా కక్షను పెంచుకుని ముందుస్తు ప్లాన్ ప్రకారం వీరి కుమార్తె పూజిత ఊర్లో కిరాణం షాపుకు వెళ్లడం చూసి రమణ ఒంటరిగా ఇంట్లో ఉండగా కత్తితో వివక్షణ రహితంగా వీపు, భుజం ఇతర చోట్ల పొడిచి, గొంతుకోసి హత్య చేయడం జరిగింది. మృతురాలి కుమార్తె చుట్టు ప్రక్కల వారు చూసి పట్టుకునే ప్రయత్నంలో నిందితుడు తప్పించుకుని పారిపోవడం జరిగింది. మృతురాలి కుమార్తె అవిరెడ్ల పూజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం మాడ్గులపల్లి టోల్‌గేట్ వద్ద నిందితుడు అవిరెడ్ల నాగయ్యను అదుపులోకి తీసుకుని తన భార్యను హత్య చేసేందుకు ఉపయోగించిన కత్తిని స్వాధీనపర్చుకుని నేరస్తుడిని మిర్యాలగూడ కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరితగతిన నేరస్తుడిని పట్టుకోవడంలో ప్రత్యేక చొరవ చూపిన సిఐ సత్యనారాయణతో పాటు మాడ్గులపల్లి ఎస్ఐ కె.నరేష్‌లను మిర్యాలగూడ డిఎస్‌పి అభినందించారు.

# తెలంగాణలో కుటుంబ పాలనను అంతమొందించాలి : కేంద్ర మంత్రి అమిత్‌షా

మొదటి పేజీ తరువాయి

పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ శ్రేనులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలను అంతమొందించాలన్నారు. పూర్తిగా అవినీతి కుటుంబ పాలన సాగుతుందని, మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పాటుతో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్‌కు ఓట్లేస్తే అది బిఆర్‌ఎస్‌కు ఏసినట్లే నన్నారు. కాంగ్రెస్‌లో గెలిచిన వారంతా తిరిగి బిఆర్‌ఎస్‌లో చేరి కేసిఆర్ తర్వాత కేటిఆర్‌ను సిఎం చేస్తారన్నారు. బిజెపికి ఓట్లేస్తే బిసి ముఖ్యమంత్రి అవుతారన్నారు. కేసిఆర్ తర్వాత కేటిఆర్ లాంటి వంశ పాలన కావాలా, అవినీతి పరుడైన కేసిఆర్ పాలన పోవాలా వద్దా అంటూ తీవ్ర భావోద్వేగంతో ప్రసంగించారు. జనవరిలో రామ మందిర నిర్మాణం మోడీ చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, బిజెపి అభ్యర్ధి



చల్లమల్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, బాతరాజు సత్యం, గుజ్జుల సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# అదుపుతప్పి బస్సు బోల్తా, ఒకరు మృతి



మొదటి పేజీ తరువాయి

బస్సులో సుమారుగా 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండా, ప్రమాదంలో సప్పిడ భారతమ్మ(65)అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందారు. పది మందికి తీవ్ర గాయాలైన్నాయి. క్షతగ్రాతులను మెరుగైన వైద్యం కోసం కొందరిని చింతపల్లిలోని ప్రభుత్వం ఆసుపత్రికి, మరికొందరిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. డ్రైవర్ అయినా మొగల్ గఫర్ బేగ్ అనునతడు బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి, అదుపు చేయలేక బస్సు రోడ్డుపైన బోల్తా పడవేసినట్టు, దాంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలిపారు. మృతురాలు యొక్క పెద్ద కుమారుడైన సప్పిడి వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి

కెసిఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌లో అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ లేదని అది కెసిఆర్ కుటుంబంతోపాటు బిఆర్ఎస్ మంత్రుల ఎటిఎం విత్‌డ్రా మిషిన్‌గా మారిందన్నారు. సకల జనులు పోరాడి, కొట్లాడి తెచ్చుకున్న తెల ంగాణ కెసిఆర్ కుటుంబ పాలనకు ఆలనగా మారిందన్నారు. తెలంగాణ ఇచ్చామంటున్న కాం గ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడంలో ఆలస్యం చేయడంతో వేలా దిమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్న విషయం ప్రజలు



గమనించాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ ప్రాం తాన్ని భ్రష్టు పట్టించారన్నారు. రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం మోడీ ప్రభుత ్వం 10 సంవత్సరాల్లో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి 6రెట్లు నిధు లు పెంచడం రైతుల మీద బిజెపికి ఉన్న ప్రేమను అభిమానాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రైతుల కోసం కే ంద్రంపెట్టిన ఫసల్ బీమాయోజన రాష్ట్రం లో అమలు చేయకపోవడంతో రైతులకు నష్టం కలుగుతున్న విషయం తెలుసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టిస్తుంటే ఇక్కడ మాత్రం డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణం కాగితాలకే పరిమితమైందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 6లక్షల మంది నిరుద్యోగుల కు ఉద్యోగాలిస్తే తెలంగాణలో ఉద్యోగావకాశాల నోటిఫికేషన్‌లు లేక వేసిన నోటిఫికేషన్ల ఉద్యోగాల భర్తీలో పేపర్ల లీకేజీ కుంభకోణం వల్ల నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితే ఖాళీగాఉన్న ఉద్యోగాలను 6నెలల్లో భర్తీ చేస్తామన్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన యువతకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామన్నారు. పేద కుటుంబాలకు సంవత్సరానికి 4 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. తెలంగాణతోపాటు జాతీయ రహదారులను 200 కిలోమీటర్ల మేర విస్తరించడం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వందే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటే సెప్టెంబర్ 15 తెలంగాణ విమోచనదినంగా అధికారికంగా నిర్వహిస్తామన్నారు. బిజెపి అభ్యర్ధిని గెలిపించి మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతు తెలపాలన్నారు. హుజూర్‌నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ధి చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ సిండికేట్ రాజకీయాలతో హుజూర్‌నగర్‌లో దోపిడి జరుగుతుందన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆడపడుచుగా తననుగెలిపించడానికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలన్నారు. ప్రజలందరు ఆదరించి ఓటు వేస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, కర్నాటక ఎమ్మెల్సీ రవికుమార్, ఇవి. రమేష్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, చాడ శ్రీనివాసరెడ్డి, సురేష్, పోరెడ్డి కిషోర్‌రెడ్డి, అంబళ్ల నరేష్, కొండా హరీష్, జనసేన కోదాడ అభ్యర్ధి మేకల సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు ముఖ్యం : ఎండి చాంద్‌ఖాన్

బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త

కార్మికుల శ్రేయస్సు ముఖ్యమని హిందుస్థాన్ సానిటరీ వేర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎండి.చాంద్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు తనపై తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, నేనెప్పుడైనా కార్మికుల పక్షాన నిలబడ్డానన్నారు. కార్మికుల సంక్షేమమే తన లక్ష్యమన్నారు. తాను పార్టీ మారినా నిరంతరం కార్మికుల కోసం పని చేసా నన్నారు. కార్మిక సంఘంనకు తాను పార్టిలో కొనసాగడానికి సంబంధం లేదన్నారు. తాను పార్టీ మారే విషయాన్ని కార్మిక సంఘం అధినాయ కత్వానికి తెలియజేసిన తర్వాతనే తాను పార్టీ మారినట్లు తెలిపారు. తనపై కార్మిక సంఘం అధినాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కార్మికులను అయోమయంలో పెట్టేందుకు కొంత మంది కాంగ్రెస్ నాయకులు




పనికట్టుకుని ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి నాయకులపై చట్టపరమైన చర్యలకు ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్‌లోకి యువజనుల ఆహ్వానం

బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో శనివారం గుర్రాలదండి గ్రామ పంచాయతీలోని మక్త నాయక్ తండాకు చెందిన పలువురు యువజనులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజవకర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిరంతరం పాటుపడ్డారని, మరింత అభివృద్ధి చెందేందుకు శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో ధరావత్ శ్రీకాంత్, చంద్రకాంత్, నరేష్, రాజు, అనిల్, సందీప్, ధరావత్ చరణ్, నగేష్, పవన్, వంశీ, లోకేష్, దుర్గా ప్రసాద్, మహేష్, పరమేష్, సురేష్, సాయి, సాగర్, నవీన్, ప్రవీణ్‌లు




ఉండగా కార్యక్రమంలో ఉప సర్పంచు వంగూరు శ్రీనివాస్, వార్డు సభ్యులు కాటేపల్లి నాగేష్ తదితరులున్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 25 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవా లయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మొగుదాల హర్షిని జన్మదినం సందర్భంగా మొగుదాల రమేష్‌గౌడ్ అయ్యప్ప స్వాము లకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షులు బొబ్బి ళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, తిరందాసు జగన్నాధం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

# ఖుదాభక్షుపల్లిలో కాంగ్రెస్ వర్గపోరు మధ్య సీపీఐ ముమ్మర ప్రచారం హవా...!!

మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ కార్యకర్తలు, నాయకులు శనివారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, గ్రామ మాజీ ఎంపిటిసి చిరగోని బలరాం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు నెలకొన్నట్లు గ్రామస్తులు బాహాటంగానే పేర్కొంటున్నారు. గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టకపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్, సిపిఐల మద్దతు నెలకొన్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గెలుపు కోసం సీపీఐ నాయకులు, కార్యకర్తలు మాత్రం గ్రామంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టడం కొసమెరుపు.

# అద్దంకికి ఆత్మీయ సత్కారం

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ గౌరవ సలహాదారు , ఆలయ మహ మండప దాత మరియు సింహద్వార దాత అయినటువంటి ప్రముఖ సాహితీవేత్త అద్దంకి కృష్ణమాచారి ఇటీవలి మనం ఫౌండేషన్ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన నేపద్యంలో ఆయనకు ఆదివారం ఆలయ ఆవరణలో ఆత్మీయ సన్మానం నిర్వహిస్తున్నామని, కమిటి సభ్యులు, గ్రామస్తులు, ఆత్మీయులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి ఆలయ కమిటి సభాధ్యక్షులు పెందోట సోమయ్య, ముఖ్య అతిథులు డా॥కూరెళ్ళ విఠలాచారి, ప్రముఖ సాహితీ వేత్త, ఆత్మీయ అతిథులు భేతోజు సత్యనారాయణ సిద్ధాంతి ప్రముఖ పంచాంగ కర్త ,దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రధానార్చకులు మల్లాచార్యులు, చిట్యాల మండలం మూసిగూడెం శ్రీశ్రీ శివాలయం ప్రధానార్చకులు నాగార్జున సత్యనారాయణ శర్మ, సీనియర్ జర్నలిస్టు అబ్బోజు మదనాచారిలు పాల్గొననున్నారని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవాలయంలో ఘనంగా జెండా పూజ

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

హిందువు సంస్కృతికి ప్రతీక అయినటువంటి ఓంకారాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలన్న సంకల్పంతో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కార్తీకమాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో బస్టాండ్ వెనుకగల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం ఘనంగా జెండా పూజను నిర్వహించారు.శ్రీ రామ జయరాయ జయజయరామ అనే శ్లోకాన్ని పఠిస్తూ జెండాలతో దేవాలయంలో ప్రదిక్షణలు చేసి అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జెండాలను భక్తులకు పంపిణీ చేశారు.



# పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలి

బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శనివారం వడ్డెర సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కలిసి వడ్డెరుల సంఘం పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు గొలుసుల కనకయ్య, వలిగొండ మండల అధ్యక్షులు పీట్ల మల్లేశం, నాయకులు పాలకొల్లు ఆంజనేయులు, రాచమల్ల శ్రీనివాసులు, ఆకుల ప్రభాకర్, గుర్రాల దండి సర్పంచు లాలూ నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



ఈ నెల 30న జరుగనున్న తెలంగాణ అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అతి సమస్యాత్మక గ్రామంగా గుర్తించబడినటువంటి బ్రాహ్మణ వెల్లెంల మరియు కొత్తగూడెం గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా తమకు సహకరించాలని నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, నార్కట్‌పల్లి సిఐ సురేందర్ మరియు స్థానిక ఎస్సై సైదాబాబులు గ్రామ ప్రజలను కోరారు.శనివారం గ్రామంలో 65 మంది కేంద్ర బలగాలతో కలిసి ఆయా గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన అనంతరం వెల్లెంల గ్రామంలో గ్రామపంచాయితీ దగ్గర అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా మెసేజ్‌లు పెట్టవద్దని సూచించారు.

# ఎరుగండ్లపల్లి ఎంపిటిసి పరిధిలో బిజెపి ఇంటింటి ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని ఎరుగండ్లపల్లి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోని అజిలాపురం, నర్సింహాపురం గ్రామాల్లో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజిలాపురం మాజీ సర్పంచ్ లాలునాయక్, ఎరుగండ్లపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి పంగ యాదయ్య, మహేష్, శోభన్‌బాబు, మహిళలు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని గెలిపించాలని వేడుకున్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

**నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త**

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ కల్లు దుకాణాలు ఉన్న ప్రతి గ్రామంలో చెట్ల పెంపకానికి ఐదెకరాల భూమి కేటాయించాలన్నారు. కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులందరికీ ద్విచక్రవాహనాలు ఇవ్వాలన్నారు. గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా రూ. 10 లక్షలకు పెంచాలని, గీతన్న భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికులకు భరోసా లేకుండా పోయిందన్నారు. ఎంతో మంది కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్ల పైనుండి కింద పడి తీవ్రంగా గాయపడుతున్నారన్నారు. పలువురు కార్మికులు చనిపోయినప్పటికీ ఎక్స్ గ్రేషియా సకాలంలో చెల్లించడం లేదన్నారు. గీత వృత్తిలో సాంకేతికత పెంచాలన్నారు. గీత కార్మిక సొసైటీలకు ప్రభుత్వాలు కేటాయించిన భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హైబ్రిడ్ తాటి, జీలుగ, ఖర్జూర, ఈత చెట్లను అభివృద్ధి చేసి సొసైటీలకు పంపిణీ చేస్తే భవిష్యత్‌లో యువతను ఆకర్షించేందుకు, మరణాలను తగ్గించేందుకు వీలు కలుగుతుందన్నారు. గీత కార్మికులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ఏ పథకాన్ని అమలు చేయలేదన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి రూ. 100 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పినప్పటికీ బడ్జెట్ పత్రంలో మాత్రం రూ. 30 కోట్లు చూపించారన్నారు. హామీలే తప్ప అమలు చేయలేదన్నారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పాలకులు చొరవ చూపాలని వెంకటేశ్వర్లు కోరారు.

## మల్లయ్యను గెలిపించాలని కోడలు ప్రచారం

**చిలుకూరు, నవంబర్ 25 ప్రభాతవార్త ;**



కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన పెద్ద కోడలు నవిత చిలుకూరులో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తొలుత కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి బొల్లం మల్లయ్య యాదవ్‌ను అత్యదిక మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా సురేష్, అల్సకాని జనార్ధన్, కస్తూరి నర్సయ్య, కొండా అన్నపూర్ణ, ఎస్కె పాషా, మల్లెపంగు రమేష్, అల్లి వీరబాబు, సిద్దెల పిచ్చయ్య, అమరారపు శ్రీను, నూకపంగు వెంకటి తదితరులున్నారు.

## అమిత్‌షా రోడ్‌షోకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:**



చౌటుప్పల్‌లో శనివారం నిర్వహించే అమిత్‌షా రోడ్‌షో కార్యక్రమానికి చండూరు మున్సిపాలిటీకి చెందిన బిజెపి నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. అదేవిదంగా ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పందుల సత్యంగౌడ్, బోడ ఆంజనేయులు గౌడ్, నాగరాజు,రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## 27న అయ్యప్ప మహాపడిపూజ

**చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:**



చండూరు పట్టణంలో ఈ నెల 27వ తేది సోమవారం అయ్యప్ప మహాపడి పూజను నిర్వహిస్తున్నట్లు గురుస్వామి ,గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిన్న కుమారుడు కన్నె స్వామి సుమంత్ పుట్టినరోజు సందర్భంగా పడిపూజను అయ్యప్పగుడి సమీపంలోని తన నివాసంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అయ్యప్ప,ఆంజనేయస్వామి మాలధారణ స్వాములు ,భక్తులు విచ్చేసి పూజలో పాల్గొనాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఆయన వెంట గురుస్వాములు కట్ట అంజయ్య,బొమ్మరబోయిన వెంకటేశం, కన్నెస్వామి హేమంత్‌లు ఉన్నారు.

## బొల్లం మల్లయ్య యాదవ్‌ని అత్యధిక మెజారీటీతో గెలిపించాలి

–బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్

**మునగాల ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త దేయంగా పని చేయాలని ఈ సందర్భంగా కలకోవ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్ పిలుపునిచ్చారు. డోర్ టు డోర్ తిరిగి వివిఎంలో గుర్తులను ప్రనతి ఓటర్‌కి చూపించాలని కలకోవ గ్రామం నుంచి మల్లయ్య యాదవ్‌కి అత్యధిక మెజార్టీ ఇచ్చే విధంగా మీరందరూ పని చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు గన్న నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మండవ వీరబాబు గౌడ్, సొసైటీ డైరెక్టర్ పత్తిపాక లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరగాని వీరభద్రం గౌడ్, వార్డు నెంగర్ మునగలేటి వీరబాబు, కోఆప్షన్ సభ్యుల మండవ చిన్న సైదులు, పనస వీరయ్య, అనంతు శీను, దొంతగాని లింగయ్య గౌడ్, సుంకరి శీను, మనగలేటి నాగయ్య, బచ్చు నర్సింహారావు, మునగలేటి చంద్రశేఖర్, కొంపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**అనంతగిరి ప్రభాతవార్త:**

అనంతగిరి మండలం వాయలసింగవరం గ్రామంలో శనివారం బొల్లం మల్లయ్య యాదవ్ తరపున ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల గురించి ఓటర్లకు వివరించడం జరిగింది. ఈనెల 30వ తేదీన జరుగు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మల్లయ్య యాదవ్‌ని గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, వార్డు మెంబర్లు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, మన్నెం లింగయ్య, యూత్ అధ్యక్షుడు బొర్రాయశ్వంత్, బీఆర్ఎస్ నాయకులు కంటు చిన నాగేశ్వరరావు, గూడపూరి పున్నయ్య, కాకాని వెంకటేశ్వర్లు, దేవులపల్లి నాగరాజు, కంటు పెద నాగేశ్వరరావు, నల్లబోతుల గోపి, పులకాని గోపి, గొడుగు గోపి, మల్లెబోయిన గంగరాజు, చిప్పల రాంబాబు, కంటు వెంకట్, ఆకారపు కిరణ్, గడ్డం వీరబాబు, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



## ఘనంగా ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శనివారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిరిపురం, శ్రీరంగాపురం, వల్లాపురం, రత్నవరం, తెల్లబెల్లి, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ప్రమిదల్లో నూనె వేసి ఒత్తులు వెలిగించారు. దీపాలతో నిర్వహించిన కార్యక్రమం ఆకట్టుకుంది. కార్తీక మాసం ముగిసేంత వరకు ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించనున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## జ్వాలా తోరణం నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో ఆదివారం జ్వాలా తోరణం నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, శ్రీ షిర్డిసాయిబాబా, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు సిరిపురం, రత్నవరం, వేణు గోపాలపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో జ్వాలా తోరణాన్ని నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించు కోవడంతో ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎంతో మంది భక్తులు ముందుకు వచ్చి స్వామి వారికి నూనెను విరాళంగా సమర్పించారు. జ్వాలా తోరణంలో దీపాలను వెలిగించడం ప్రాధాన్యతను సంతరించుకోవడంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త**



మండలంలోని రామాపురం, రత్నవరం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, నడిగూడెం తదితర గ్రామాల్లో శనివారం కోదాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. తిరిగి అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించడంతో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నీ అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, గోవింద్, కోటిరెడ్డి, రామారావు, రామకృష్ణ, నాగిరెడ్డి, శంకర్, శ్రీను, వెంకటరెడ్డి, ఖలీల్ అహ్మద్, భోనగిరి ఉపేందర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## 8 లీటర్ల నాటు సారా పట్టివేత

**కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీలోని బుడ్డోని తండాకు చెందిన ఇస్లావత్ దీప్లా తండ్రి సేవియా ఎన్నికల నియామవళికి విరుద్ధంగా 8 లీటర్ల నాటు సారాను కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్థానిక పోలీసులకు పట్టుబడడంతో నాటు సారాను సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశామని స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# అన్నదానం మహాదానం

మునగాల, ప్రభాతవార్త :



అన్నదానం మహాధానం లాంటిదని అయ్యప్పలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం గ్రామానికి చెందిన గౌరిశెట్టి మురళీ సంధ్యరాణి, గణపువరంకు చెందిన పచ్చిపాల శ్రీను ఎల్లమ్మ, నారాయణగూడెంకు చెందిన గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అయ్యప్పస్వామి దీక్షలో నిత్యాన్నదానంలో భాగంగా ఒక్కోరోజు దాతల సహకారంతో అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. మాలధారణతో పాటు అన్నదానం చేసిన వారికి కూడా పుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు వెంకన్న, గోపి, శ్రీను, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

-పగడాల ముత్తు

చింతపల్లి ప్రభాతవార్త:



పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఇప్పటికే, అన్నార్తుల ఆకలి తీరుస్తూ, కలియుగ ధర్మ రాజుగా పేరు తెచ్చుకున్న ఘనత ఉంది, ఆపద అని వచ్చిన వారికి తనకు తోచిన సహాయం చేస్తూ, ప్రజల మనసు దోచుకుంటున్నాడు. ఇప్పటికే ఎంతో మందికి దానాలు, సహకారాలు అందిస్తున్న ముత్తుకు యూత్ ఫాలోయింగ్ కూడా ఎక్కువే. ఈ నేపథ్యంలో తన దాన గుణాన్ని మరో సారి నిరూపించుకుంటున్నారు. చింతపల్లి మండలం, గొల్లపల్లికి చెందిన కె.జంగయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఎటు తోచని వారి కుటుంబానికి, తన వంతు సహాకారంగా భార్య భాగ్యమ్మకు శనివారం ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకొని నేనున్నానని ధైర్యం చెప్పారు. నిరంతరం సేవలు చేసే పగడాల ముత్తు సుఖంగా జీవించాలని దీవిస్తున్నారు. ఎనలేని ప్రజల మన్ననలు పొందుతున్న పగడాల ముత్తుకు జనం నీరాజనాలు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాద్గుల శిరీష, మొగిలి కిషన్, నాంపల్లి పరమేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్‌రావును గెలిపించాలని ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మిర్యాలగూడ సమగ్రాభివృద్ధే ధ్యేయం పనిచేస్తున్న మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ పట్టణంలోని 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మినారాయణ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు గెలుపు కోసం పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టినట్లు తెలిపారు. సబ్బండవర్గాల సంక్షేమం బిఅర్ఎస్ పాలనలో సాధ్యమవు తుందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించాలన్నారు. అయన వెంట నగేష్, నాగయ్య, శివ, కృష్ణ, లక్ష్మి,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఊపందుకున్న బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





వేములపల్లి/మాడ్గులపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. శనివారం వేముల పల్లి, మాడ్గులపల్లి మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేస్తున్న ఇంటింటి ప్రచారం ఊపందు కుంది. ఉమ్మడి వేములపల్లి మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం, బొమ్మకల్లు, గుర్రపప్పగూడెం, శెట్టిపాలెం, వేములపల్లి, రావులపెంట తదితర గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందని మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచ్‌లు నిమ్మల గోవిందమ్మ, మారుతి వెంకట్‌రెడ్డి, కర్ర వనమ్మ, ఇంద్రారెడ్డి, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డిలు అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సబ్బం డ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి విషయాన్ని గుర్తు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి చేరవేసిన పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని మరొకసారి టిఆర్ఎస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వబోతున్నామని తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధును దశల వారీగా రూ.16వేలకు పెంచిదన్నారు. వికలాంగుల పెన్షన్ దశలవారీగా రూ.6వేలు పెంచుతారని తెలిపారు. మిర్యాల గూడ నియోజకవర్గంలో పేదల బ్రతుకులు మారాలంటే మరొకసారి భాస్కర్‌రావును అత ్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును నల్లమోతు భాస్కర్‌రావుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉప సర్పంచ్‌లు కట్టా మట్టమ్మ, పుట్ట మంజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి..భాస్కర్‌రావును గెలిపించండి





-ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త

ఈనెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును మరోసారి గెలి పించాలని, అభివృద్ధికి పట్టంకట్టాలని ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ కోరారు. శనివారం పట్టణంలోని రైతుబజార్, ఎన్ఎస్‌పి క్యాంపు, సాగర్‌రోడ్ తదితర ప్రాంతాల్లో ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఅర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో-2023 కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ గత పదేళ్లుగా మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. అదే విధంగా పట్టణంలోని సీతారాంపురంకు చెందిన 30మంది యువకులు ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ర్యాంబోయూత్ అధ్వర్యంలో ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాభీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సమన్వయంతో సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. బిఅర్ఎస్‌లో చేరిన వారిలో కిరణ్, అరుణ్, శంకర్, నవీన్, నాగరాజు, నాగేందర్, రాజు, సతీష్, శ్రావణ్ తదితరులున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం

**మునుగోడు నవంబర్ 25 ప్రభాతవార్త** మండలపరిధిలోని చీకటి మామిడి గ్రామం 8వ వార్డుకు చెందిన రుద్రాల కృష్ణ రెండవ కూతురు అనారోగ్యంతో బాధపడుతూ నల్లగొండలోని అశ్విని పిల్లల ఆస ్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి వెంటనే స్పందించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని శనివారం ఎస్సీకాలని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ పేద,బడుగువర్గాల ప్రజలకు ఆపదలో పార్టీ ఎపుడు అండగా ఉంటుందనా ్నరు.



# విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలి

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోకూడా రాణించాలని పెర్ల్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్ అన్నారు.శనివారం పాఠశాలలో యానివల్ సో ర్ట్స్ మీట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు శారీరక ధృఢత్వం,పోటీ తత్వం పెరుగు తుందన్నారు. అలాగే క్రీ డలు మంచి స్నేహ సంబంధాలను పెంపొందిస్తా యన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడీ ్డ, 100, 200,400మీటర్ల పరుగు పందేలలో విజేతలుగా నిలిచిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజశేఖర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# బైండోవర్ ఉల్లంఘన కేసులో వ్యక్తికి 50వేల జరిమాన విధింపు

చిగురుమామిడి, ప్రభాతవార్త

ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం నేర చరిత్ర కలిగిన వ్యక్తులను ముందస్తుగా సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేస్తారనే విషయం తెలిసిందే. అయితే చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కాశవేని సమ్మయ్య అనే వ్యక్తిని కూడా ముందస్తుగా బైండోవర్ చేసి మరల ఆరు నెలల వరకు ఎటువంటి నేరం చేయరాదని, ఒకవేళ నేరం చేస్తే లక్ష రూపాయల జరిమానతో బాటు ఆరు నెలల జైలు శిక్ష కూడా పడుతుందని ఉత్తర్వులు ఇవ్వనైనదని ఎస్సై తెలిపారు. అయినా కూడా బైండోవర్ ఉల్లంఘించిన కాశవేని సమ్మయ్య మరల నేరము చేయగా అతనిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తహశీల్దార్ ఇప్ప నరెందర్ ముందు బైండోవర్ చేసి నేరచరిత్రను తెలుపగా సమ్మయ్యకు బైండోవర్ ఉల్లంఘన కింద 50వేల రూపాయల జరిమానతో బాటు ఆరు నెలల వరకు అతనిపై నిఘా కొనసాగుతుందని తహశీల్దార్ తెలిపినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఇట్టి సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రూరల్, కరీంనగర్ గారి ఆదేశాల మేరకు బైండోవర్ అయిన వ్యక్తులు ఆరు నెలల లోపు ఏదైనా క్రిమినల్ చర్యల్లో పాల్గొన్నా లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఏదైనా చర్య చేసినా వారిపై చట్టపర ఆరు నెలల జైలు శిక్షతో బాటు లక్ష రూపాయల జరిమాన కూడా విధించబడుతుదని ఎస్సై అన్నారు. కావున చిగురుమామిడి మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సహకరించగలరని పోలీస్ శాఖ కోరుతుందన్నారు.

# పిల్లల కోసం ప్రారంభం...కమీషనర్ కరుణతో ఆరంభం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రాథమిక విద్యా రంగంలో విద్యా ప్రమాణాలను పెంచటానికి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమీషనర్ వాకటి కరుణ పిల్లల కోసం తొలిమెట్టు సాముహిక ఉద్యమ కార్యక్రమంను ప్రారంభించారాని మెట్‌ఫల్లి డిగ్రీ కళాశాల జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్య గుర్తు చేశారు. పట్టణంలోని రామాలయం సమీపంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున పిల్లల కోసం తొలిమెట్టు సాముహిక ఉద్యమం కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి, అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కె.వెంకయ్య మాట్లాడుతూ కరోనా కారణంగా ప్రాథమిక విద్యా ప్రమాణాలు బాగా తగ్గిపోయాయని గుర్తు చేయగా తిరిగి ఆ విద్యా ప్రమాణాలను పెంచటానికి కళాశాల విద్యా కమీషనర్ వాకాటి కరుణ కంకణం కట్టుకున్నారాన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని గల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులకు పిజ శిక్షణ ఇచ్చారాని దాంతో ఆపిజలు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వటంతో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగు కానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాలంటీర్లు విధిగా పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు మంచి నైపుణ్యాలను అందించాలని వాలంటీర్లకు హితవు పలికారు. ప్రాథమిక విద్య ప్రమాణాలను పెంచుతున్నందుకు పిల్లల కోసం కార్యక్రమంను ప్రవేశపెట్టిన కళశాల విద్యా కమిషనర్ వాకాటి కరుణతో పాటు పిల్లలకోసం జట్టు సభ్యులను ప్రత్యేకంగా కె.వెంకయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, సిబ్బంది రమేష్, స్వప్న, నారాయణ, వాలంటీర్లు రీచా, అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవుల్లో ఎన్నెన్నో అందాలు..!

**-అభయారణ్యం చూడముచ్చటగా ఉంది**
**-వన్యప్రాణుల కేరింతలు ఎంతో అద్భుతం**
**-అడవుల్లో నాలుగు గంటలు విహరిస్తూ పదేండ్ల ఆయుష్షు పెరిగిద్దని సైంటిస్టుల సూచనలు**



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలోని అడవుల్లో ఎన్నోన్నో అందాలున్నాయని అడవులను చూసేందుకు రెండు కళ్ళు చాలవని పర్యాటకులు అంటున్నారు. హైద్రాబాద్‌లోని స్వచ్ఛంద సంస్థ ఓ ప్రైవేటు హై స్కూల్‌కు చెందిన పరిశోధక విద్యార్థులు తాడ్వాయి అడవులను సందర్శించారు. మూడు రోజులుగా తాడ్వాయి వన కుటీరాలు, దామరవాయిలోని రాకాసిగుహలు, కొండపర్తిలోని బ్యాక్‌బెర్రీ, జలగలంఛలోని అర్బి, మేడారంలోని సమీపంలోని కొండేటి వాగు ఏరియాలు సందర్శించారు. తాడ్వాయి వన్యప్రాణి విభాగం రేంజర్ చౌకత్ అలీ ఆధ్వర్యంలో ఈ ఏరియాలను పర్యాటక పరిశోధన విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తాము ఎంతో కాలంగా తాడ్వాయి అభయారణ్యాన్ని సందర్శించి పరిశీలించాలని అనుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పైన తెలిపిన ఏరియాలలో రకరకాల జంతువులు విహరిస్తున్నాయని, అబ్బుర పరిచే పచ్చికబయళ్ళు ఎంతో బాగుంటాయన్నారు. అంతేకాకుండా దామరవాయిలోని రాకాసి గుహలు ఆదిమానవుడు నివసించినట్లు ఆనవాళ్ళు చూశామన్నారు. ఇంత చరిత్ర ఆదిమానవులు పుట్టుకతోనే అడవుల్లో నివసించే వారని ఈ గుహలను చూస్తే రాతియుగంలో మానవులు సంచరించి రాతితో పనిముట్టు చేసినట్లుగా ఆనవాళ్ళు లభించాయన్నారు. అదేవిధంగా చింతలమోరి వద్ద వందలాది ఔషధ గుణాలు కల మొక్కలు చూశామన్నారు. ఈ ఔషధ గుణాల మొక్కలతో జీవ వైవిధ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. వైల్డ్ లేఫ్ డివిజన్ అధికారి రాహుల్‌కిషన్‌జాదవ్, అనుజ్ అగర్వాల్, డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు టూరిజం విద్యార్థులకు అడవుల్లోకి తీసుకుని వెళ్ళి వాటి ఆవశ్యకతపై వివరించినట్లు ఎఫ్ఆర్వో చౌకత్‌అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ స్కూల్ టీచర్‌లు రమాదేవి, ఉమారాణి, వందమంది విద్యార్థులు అడవి శాఖ అధికారులు లింగయ్యనాయక్, డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్, బీట్ అధికారి నవ్య, ఎస్‌హెచ్‌వో పాల్గొన్నారు.

## కస్తూర్బాలో విద్యార్థినీలకు అవగాహన సదస్సు

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని కేజీబీవీలో రుతుస్రావం- పరిశుభ్రత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డీ విద్యార్థినీలు మాట్లాడుతూ రుతుస్రావం అనేది ఒక సహజ సిద్ధమైన శరీర లక్షణం ఈ విషయంలో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు ఆహార నియమాలు పాటించాలో అవగాహన కల్పించారు. అలాగే శానిటరీ ప్యాడ్స్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాషింగ్ యొక్క ప్రాముఖ్యత ఆ సమయంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో అశ్విన్‌కుమార్, పాఠశాల సీఆర్‌టీ ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, సుజాత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎన్నికల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్నికల పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర అన్నారు.శనివారం రోజున గొల్లపెల్లి,చిల్వాకోడూర్,ధర్మారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో వసతులు,బ్యారికేడ్ ఏర్పాట్లు,పోల్ చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఆయన వెంట పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్ పాల్గొన్నారు.అనంతరం పవిత్ర కోటిలింగాల దర్శనం చేసుకున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ 29వ వార్డు కౌన్సిలర్ పంబాల రాము తండ్రి నారాయణ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆయన వెంట అలువాల లచ్చన్న,జైనపురం రాజేందర్,జంగిలి రాజేష్,కుక్కల శ్రీకాంత్(టిల్లు),అల్లాల ఆనంద్‌రావు,బండారి విజయ్, భీమ్‌రాజ్,తదితరులు ఉన్నారు.

## కుల సంఘాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కుల సంఘాల అభివృద్ధి బిఆర్ఎస్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్‌లో శివసత్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆర్య సంఘ ఆత్మీయ సమ్మేళనంలో జగిత్యాల పట్టణంలోని నారాయణ దాసు ఆశ్రమంలో జగిత్యాల పట్టణ వైశ్య సంఘ సభ్యులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

# పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి





ఫోటో..02,03, ఎన్ఎల్జి జెపిజి:

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

పోలింగ్ తేదీ సమీపిస్తున్నందున అందరు సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. జిల్లాలో పోలింగ్బూత్ల పరిస్థితిలో తీసుకోవలసిన చర్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఐసిడిఎస్ అది కారులు స్వీప్ నోడల్ అధికారులతో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుచేసిన కనీస వసతుల ఏర్పాటును పరిశీలించాలని, ఆదేశాలను అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో వికలాంగుల సహాయార్థం ఏర్పాటుచేసిన వీల్ చైర్లు రవాణా సౌకర్యాల పరిస్థితిని సమీక్షించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లలో వంద మీటర్ల పరిధిలో ఎటువంటి పార్టీ ప్రచార కార్యక్రమాలు జరపకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద బిఎల్ఓ ఆశా

# కౌంటింగ్కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్కు తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో కట్టుదిట్టంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కౌంటింగ్ కేంద్రంలో నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడ్, నకిరేకల్, నాగార్జునసాగర్ నియోజక వర్గాలకు కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్స్,స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కేంద్రాలలో నిరంతర విద్యుత్ జనరేటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీషన్, బారికెట్ల, గ్యాలరీలు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అన్ని స్ట్రాంగ్రూమ్స్ల వద్ద సి.సి.కెమెరాలు,ఏర్పాటు, చేయాలని,పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంవద్ద పార్కింగ్ ఏర్పాటుకు పోలీస్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రూట్లు, ఏజెంట్ల బ్లాక్స్, ప్రశాంత వాతావరణంలో



కౌంటింగ్ జరిగేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్.ఈ.తిరుపతయ్య,డి.ఎస్.పి.శ్రీధర్ రెడ్డి,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణాచారి,పరిశ్రమల కేంద్రం జి.ఎం.కోటేశ్వరరావు,ఎస్.పి.డి సి.ఎల్.,అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వెలిమినేడును మండలకేంద్రంగా ప్రకటించాలి

చిట్యాలరూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని వెలిమినేడు మేజర్ గ్రామపంచాయతీని సమీప గ్రామాలతో కలిపి నూతన మండలంగా ప్రకటించాలని జాతీయ బీసీ సంఘం జిల్లా కార్యదర్శి కూనూరు గణేష్, మండల సాధన సమితి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నర్సింహ్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆగ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా మండల సాధనకోసం పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. చిట్యాల మండలంలోనే వెలిమినేడు మేజర్ గ్రామపంచాయతీ అని, చుట్టుపక్కల ఉన్న గ్రామాలు, జనాభా, విస్తీర్ణం పరంగా మండల ఏర్పాటుకు అనువైన భూమి ఉందన్నారు. ప్రజల సౌకర్యాల దృష్ట్యా వెంటనే వెలిమినేడును మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు ఏర్పాటుకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోలి సాయిరాం, గోలి సాయి కిరణ్, లోడే భవానిప్రసాద్, కూరాకుల బాలరాజు, మేడి రాజు పాల్గొన్నారు.



# గల్ఫ్ కార్మికులను మోసం చేసిందే బీజేపీ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని గల్ఫ్ కార్మికులందరినీ మోసం చేసిందే భారతీయ జనతా పార్టీయని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ బెహ్రాన్ అధ్యక్షుడు సతీష్ రాధారపు, కార్యదర్శి సుమన్లు అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లిన వారిలో కోరుట్ల నియోజకవర్గ వాసులు చాలా ఉన్నారని, గత 9సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వం అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలు చాలా సందర్భాల్లో కేంద్ర నాయకులను కలిసి కనీస వేతనాలు కల్పించాలని, పిలిఫిన్స్ తరహా చట్టాలను తీసుకురావాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు సరైనా ఉపాధి, వ్యవసాయానికి సాగునీరు లేకపోవడంలో గల్ఫ్ దేశాలకు వలసలు పోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీజేపీలేనన్నారు. బీజేపీ ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద్ గల్ఫ్ కుటుంబాల మీద కపట ప్రేమలు చూపుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు రత్నాకర్, సతీష్, మారుతి, సుభాష్, ప్రహ్లాద కిశోరే, సూర్య తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో హ్యాట్రిక్ విజయం సాధించాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆలేరు నియోజకవర్గంలో మూడవసారి టీఆర్ఎస్కు ఓటు వేసి హ్యాట్రిక్ విజయం సాధించాలని టీఆర్ఎస్ నాయకులు కొప్పుల హరిదీప్రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు టీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని కప్రాయిపల్లి, పల్లెపహాడ్, పారుపల్లి, మోదుబాయిగూడెం, తుక్కాపురం, మొరిపిరాల, పుల్లాయిగూడెం, పోరిటికల్, పోతిరెడ్డిపల్లి, రాయపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తొమ్మిదిన్నర ఏండ్లలో కేసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. ప్రతి ఇంటింటా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను ప్రజలను, కారు గుర్తుకు ఓటేసేలా చైతన్య పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచ్లు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభం

చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక శ్రీకనకదుర్గ గుడివద్ద నుండి నార్కట్పల్లి మండలం చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంవరకు చేపట్టిన పాదయాత్రను చిరుమర్తి మనోజ్ జెండాను ఊపి ప్రారంభించారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి ఆధ్వర్యంలో 20మంది బిఆర్ఎస్ యువత, మైనార్టీలు కలిసి పాదయాత్రగా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి గుడి వద్దకు చేరుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, నాయకులు శేపూరి రవీందర్, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, పాటి మాధవరెడ్డి, గుండెబోయిన సైదులు యాదవ్, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, జిట్ట బొందయ్య, ఎస్కే షకూర్,దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, షీల సత్యనారాయణ, రంగా వెంకన్న తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిక

చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త



చిట్యాల మండలానికి చెందిన శ్రీహనుమాన్ పూసల సంఘానికి చెందిన 100 కుటుంబాలు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట ఒకటో వార్డ్ కౌన్సిలర్ చేపూరి రవీందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ పూసల సంఘం బాధ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్ నేతల ముమ్మర ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కు మద్దతుగా శనివారం కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతు రుణమాఫీ, 108, ఇందిరమ్మ ఇండ్లు లాంటివి ప్రవేశా ఎట్టారు. రేపు మా పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ లను అమలు చేస్తోందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాధరపు రామ్ చందర్, మాజీ విండో చైర్మన్ శంకర్, నారాయణ, మాజీ సర్పంచులు తాళ్ళపల్లి సమ్మయ్య, పానుగంటి మధుకర్, మాజీ ఉప సర్పంచ్ దుర్గం బిక్షపతిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలి

## - ఎస్‌పి రాహుల్ హేగ్డే

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హేగ్డే అన్నారు. శనివారం నవంబర్ 30న జరిగే అ సెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు హుజూర్‌నగర్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఆయన డివిజన్ పోలీస్ సిబ్బందికి ఎన్నికల సందర్భంగా నిర్వహించాల్సిన రక్షణ, భద్రత విషయాలమీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గవ్యాప్తంగా నగదు రవాణా, మద్యంసరఫరా జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టల వద్ద తనిఖీని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. తని ఖీలు నిర్వహించే సందర్భంలో ప్రజలు, మహిళలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడం కోసమే ఎలాంటి హింస, ఘర్షణ లేకుండా చూసేందుకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారికి తెలపాలన్నారు. ఎన్నికల వివాదాల్లో తలదూర్చి యువకులు కేసుల్లో ఇరుక్కో వద్దని సూచించారు. అనుమానితులకు, కొత్త వ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇవ్వవద్దని ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్‌పి నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పీ ప్రకాశ్, సిఐ రామలింగారెడ్డి, హుజూర్‌నగర్ ఎస్‌ఐ హరికృష్ణ, కోదాడ ఎస్‌ఐ రాము, నియోజకవర్గ ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, పారా మిలటరీ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది సాధ్యం : మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి



**నాగార్జునసాగర్, ప్రభాతవార్త. నవంబర్ 25 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం హిల్‌కాలనీ రెడ్డి పంక్షన్ హాల్‌లో ఉద్యమకారుడు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి సుమారు 200 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి జానారెడ్డి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తన తనయుడు కుందూరు జైవీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యమకారుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కేఈసార్ కీలక పాత్ర పోషించినందుకు బీఅర్‌ఎస్ పార్టీలో నేను పని చేసాను, జేఏసీ అధ్వర్యంలో తెలంగాణ కొరకు ఈగడ్డమీద ఉండి పోరాటం చేశానని, జిల్లా నాయకత్వం గ్రూపు రాజకీయాలకు పాల్పడుతూ ఉద్యమారులను అణచివేయడంతో బీఅర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రేశఖర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, పొదిల వెంకటరమణ, జానకిరెడ్డి, వల్లపురెడ్డి, సునందరెడ్డి, జోహార్‌నాయక్, మునినాయక్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఔన్నత్యాన్ని తెలుసుకోవాలి

## సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త :** రాజ్యాంగ ఔన్నత్యాన్ని ప్రతి ఒక క్కరు తెలుసుకొని తమ స్వేచ్ఛను అనుభవించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జ జిట్టా శ్యాంకుమార్ అన్నారు. రాజ్యాంగ నిరా ్మత డా. బిఆర్. అంబేద్కర్ ముసాయిదా కమిటి అధ్యక్షుడిగా ఉండి ప్రపంచంలోనే ఉన్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. రాజ్యాంగ రచన పూర్తి చేసి నవంబర్ 26, 1949న రాజ్యాంగ పరిషత్ ఆమోదం తెలపగా జనవరి 26, 1950న అమల్లోకి వచ్చిందన్నారు. రాజ్యాంగానికి లోబడే ప్రభుత్వాల ఏర్పాటు, ప్రజల హక్కులు, విధులు ఉంటాయనే విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. న్యాయ వ్యవస్థ సైతం రాజ్యాంగబద్ధమై ఉంటుందన్నారు. రాజ్యాంగానికి లోబడే చట్టాలు ఉంటాయని, వాటిని ధిక్కరించిన వారు శిక్షార్హులవుతారన్నారు. న్యాయఅవగాహన ఉన్న మేధావులు, న్యాయవాదులు, రాజ్యాంగ విలువలను, విధానాలను సామాన్య ప్రజానీకానికి వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జ జిట్టా శ్యాంకుమార్, న్యాయవాదులు, సిబ్బంది, లీగల్ వాలంటీర్లు, విద్యార్థులచే రాజా ్యంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఏజిపి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, కుక్కడపు బాలకృష్ణ, ఎం.ఎస్. రాఘవరావు, షేక్ లతీఫ్, శంకర్‌నాయక్, నాగుల్‌పాషా, సిబ్బంది శా ్యంకుమార్, సుశీల, సలీం, సుధాకర్, పారాలీగల్ వాలంటీర్లు నాగలక్ష్మి, అమల, ఖాసిం, నాగేశ్వరరావు, సాయమ్మ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



మిర్యాలగూడలో ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు సుడిగాలి పర్యటన

**మిర్యాలగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో బిఅర్‌ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మిర్యాలగూడ పట్టణంలో బిఅర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు పలు చోట్ల సుడిగాలి పర్యటన చేశారు. అడుగడుగునా ప్రజలు తమ అభిమాన నాయకుడిని కలుసుకొని అలింగనం చేసుకున్నారు. శనివారం పట్టణంలోని సాగర్‌రోడ్, రైతుబంజార్, మున్సిపల్ కాంప్లెక్స్, హనుమాన్‌పేట తదితర ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, సీనియర్‌నాయకులు మదార్‌బాబా, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లతో కలిసి సిట్టింగ్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. అయా దుకాణాదారులను, పనిచేసే వారిని కలుసుకొని వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయల విక్రేతలు, వీధివ్యాపారులు, చిరువ్యాపారులు, కిరాణా దుకాణాలు, మొబైల్ దుకాణాలు, షాపింగ్‌మాల్స్, మిఠాయి దుకాణాలు, చేపల వ్యాపారులు, మాంసం విక్రయదారులు, అటో వాహనాలను కలుసుకొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో అత్యాధునిక పరికరాలను అదుబాటులోకి తీసుకొచ్చి, ఉచితంగా పలు రకాల రక్త పరీక్షలు జరిపించి వైద్య సేవలను మెరుగుపర్చడం, అదే విధంగా నందిపహాడ్, షాబూనగర్, ఇందిరమ్మకాలనీ ప్రాంతాల్లో మూడు బస్తీ దవాఖానాలు నూతనంగా ఏర్పాటు చేయించి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకవచ్చాం. ఇవే గాక బిఅర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను రానున్న ప్రభుత్వంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో వందశాతం అమలు చేసి ప్రజలకు స్థిరమైన సేవలు అందించి, మన్ననలు పొందడానికి ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# మరియా నికేతన్ పాఠశాలను సందర్శించిన అధికారులు



**చండూరు, 25నవంబర్, ప్రభాతవార్త:**

చండూరులోని మరియా నికేతన్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలను శనివారం బాలల హక్కుల సంరక్షణ అధికారి పి. అంజన్‌రావు, రాష్ట్ర విద్యాపరిశోధన అధికారి సహీద్ మతాన్ అహ్మద్, చండూరు మండల విద్యాశాఖ అధికారి గురువారావులు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి అంజన్ రావు మాట్లాడుతూ బాలల హక్కులు, విధులగురించి అవగాహన కల్పించారు. సహీద్ మతాన్ మాట్లాడుతూ విద్యార్థులు మైండ్ మాప్ విధానంలో సబ్జెక్టులను చదివితే ఎస్‌ఎస్‌సిలో మంచి ఫలితాలు సాధించవచ్చువని, విద్యార్థులు శ్రద్ధగా చదివి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పాఠశాల స్థితిగతులను ,ఆక్టివిటీస్‌ను చూసి అధికారులు సంతృప్తి వ్యక్తం చేసి పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమారిని, యాజమాన్యాన్ని అభినందించారు.

# ఆర్.కృష్ణయ్య రోడ్ షోను విజయవంతం చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 (ప్రభాతవార్త)**
ఈనెల 27న హుజూర్‌నగర్‌లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే రోడ్ షోలో బిసి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు,రాజ్యసభసభ్యులు ఆర్. కృష్ణయ్య పాల్గొననున్నట్లు బిసి సంక్షేమసంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.శనివారం హుజూర్‌నగర్‌లో జరిగే బిసి భవన్ లో జరిగిన బిసి సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఒక్కరు కూడా బిసిలకు టికెట్ ఇవ్వకుండా బిసిలను మోసం చేశారని అన్నారు.జనాభా దామాషా పద్ధతిలో కనీసం 50సీట్లు బిసిలకు కేటాయించాల్సి ఉండగా అరకొర సీట్లు ఇచ్చి బిసిలను ఉద్ధరిస్తున్నట్లు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో బిసిలు కన్నెర్ర చేస్తే ఏ పార్టీకి పుట్టగతులు ఉండవన్నారు ఆర్.కృష్ణయ్య రోడ్ షోకు అధిక సంఖ్యలో బిసిలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో


బిసి సంఘ నియోజక వర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, గడ్డం అంజియాదవ్,గూడెపు దీప,బండి నాగేశ్వరరావు,మేకల వెంకటేశ్వర్లు, సైదులు,శ్రీనివాస్,రమణ,కృష్ణ,వెంకటేశ్వర్లు,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి..భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించాలి

-రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

**రెడ్డికాలనీ(మిర్యాలగూడ), నవంబర్ 25 (ప్రభాతవార్త)**



బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు, వార్డు ఇంచార్జి అశోక్, రేపాల అనంతరెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల జీవితాల్లో వెలుగు రావాలంటే మరోకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి చేరవేసిన పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, సుమతి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికలు

-విద్యార్థులు రాజ్యాంగ విలువలు తెలుసుకోవాలి

-శాంతినగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ

**అనంతగిరి (ప్రభాతవార్త):**
విద్యార్థులు విద్యార్థి దశలో రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధానంపై విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించి మాట్లాడారు. మాదిరి ఎన్నికల ద్వారా విద్యార్థులకు ఎన్నికల విధానంపై, ప్రజాస్వామ్యంలో ఓటు విలువపై అవగాహన కలుగుతుందన్నారు. ఇటువంటి కో కరిక్యులర్ కార్యక్రమాలతో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలతో పాటు చదువు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. కాగా మాదిరి ఎన్నికలో విద్యార్థులే ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులుగా ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించి ఓటింగ్ విధానం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి వంటి అంశాలను అవగాహన చేసుకున్నారు. ఎన్నికల అధికారులుగా విద్యార్థులు సమీరా, ఈశ్వర్, మునువర్, ప్రణీత, కావ్యలు వ్యవహరించారు.


ఎన్నికల బరిలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థి భార్గవ్, ఎంపీ అభ్యర్థి సురేష్‌లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, ఉపాధ్యాయులు వి.సత్యనారాయణ, జయ, ఎం.శ్రీధర్, కె.స్టాలిన్, ఎస్‌కే.బాలే మియా, ఆర్.విజయలక్ష్మి, వి.శ్రీనివాసరావు, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.నరేష్, ఎస్.శ్రీనివాసరావు, బి.రవి, ఆర్.రమేష్, ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇండికా క్విజ్ గెలిచిన కోదాడ ద్వార్థులు

**కోదాడ రూరల్ (ప్రభాతవార్త):**



హైదరాబాద్‌లోని బీ.ఎం బీర్ల ఆడిటోరియంలో శనివారం ఇండికా క్విజ్ పోటీలు జరిగాయి. నెక్సస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 70 పాఠశాలలు పాల్గొన్నాయి. తేజ విద్యాలయ కోదాడ 8వ తరగతి విద్యార్థులు నోముల సృజన్ గుప్త, దేవరపల్లి సునందు, వర్ధన్ రెడ్డి 57 పాయింట్లు సాధించి విజేతలుగా నిలువగా హైదరాబాద్ ఆల్ సెయింట్ స్కూల్ విద్యార్థులు 41 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాల స్థాయి 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు భారత దేశ చరిత్ర, సంస్కృతి, భౌగోళిక స్వరూపం, రాజకీయాలు, క్రీడలు, వాణిజ్య, వ్యాపార రంగాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కలిగించేందుకు ఈ క్విజ్‌ను విద్యార్థులకు 2016 నుంచి 5 ప్రధాన నగరాల్లో నిర్వహిస్తున్నారు. విజేతలు ట్రోఫీ, సర్టిఫికెట్లను ఐఎల్ఎస్ఎఫ్ సీఈఓ దేవరాజన్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి విద్యార్థులను అభినందించారు.

# రాజ్యాంగ విలువలు, ఆశయాల కోసం కృషి చేయాలి

**కోదాడ రూరల్ (ప్రభాతవార్త):**
రాజ్యాంగ విలువలు ఆశయాల సాధనం కోసం మేధావులు, అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఎం.నాగు అన్నారు. శనివారం కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని ప్రిన్సిపాల్ ఎం.నాగు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర పోరాటంలో భాగంగా ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనకు కృషి చేసి ఉత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించి 1949



సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందన్నారు. రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన రాజ్యాంగం జనవరి 26, 1950న అమల్లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సామాజిక న్యాయం వంటి అవకాశాలు కల్పించిందన్నారు. విద్యార్థులు మన రాజ్యాంగం గొప్పతనాన్ని తెలియజేసి రాజ్యాంగ ఔన్నత్యాన్ని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సైదమ్మ, ఎస్.ఎమ్.రఫీ, జిఎల్ఎన్ రెడ్డి, బి.రాంబాబు, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉబ్బసం అలర్జీలకు ఆయుర్వేద మందు పంపిణీ

**కోదాడ రూరల్ (ప్రభాతవార్త):**



ఉబ్బసం అలర్జీలకు కార్తీక పౌర్ణమి సందర్భంగా తయారు చేయబడే ప్రత్యేక ఆయుర్వేద మందును ఆదివారం మున్సిపల్ పరిధిలోని తమ్మరబండ పాలెంలో గల జకోటియ జన ఆయుర్వేద కళా సర్గం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయబడుతుందని డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

# జిల్లా స్థాయి పోటీలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థి ప్రతిభ

**కోదాడ రూరల్ (ప్రభాతవార్త):**
భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి సందర్భంగా సూర్యాపేటలోని సత్యసాయి సేవా మందిరం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో వ్యాసరచన పోటీలలో కోదాడకు చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజ్ విద్యార్థి మంచి ప్రతిభ




కనబరచి మూడవ బహుమతి సాధించినట్లు కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లో పచ్చదనం ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో తమ కాలేజ్ విద్యార్థి యొక్క గనేష్ ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో గణేష్‌ను కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, సెక్రటరీ యేసు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పలువురు లెక్చరర్లు అభినందించారు.

# వైభవంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

**మేళ్లచెరువు నవంబర్ 25 (ప్రభాతవార్త)**
స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్‌కాలనీలోగల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణుసహ స్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, ఆకాశదీపోత్సవ ం, కార్తీక దీపారాధనలు, గు డి సేవలు, పల్లకిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని ఆలయాల్లో కార్తీకదీపోత్సవములు, ఆకాశదీపోత్సవం, కార్తీక దామోదర అర్చనలు,పూజలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్‌జోన్ రెస్లింగ్ టీంల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :

ఈనెల 28నుంచి డిసెంబరు 1వ తేదీల మధ్య పంజాబ్‌రాష్ట్రం, మొహాలిలోని చండీగడ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించు సౌత్ వెస్ట్‌జోన్ రెస్లింగ్ (పురుషులు, మహిళల) లో పాల్గొను విశ్వవిద్యాలయం టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. వీరిలోరెస్లింగ్ (ఫ్రీస్టైల్ పురుషుల)జట్టులో హన్మకొండ న్యూ సైన్స్ డిగ్రీ కాలేజీ నుంచి వి.భారత్, ఎన్.కార్తిక్, హన్మకొండ వాగ్దేవి కాలేజీనుంచి ఎస్.దిలీప్, ఎల్‌బీ కాలేజి నుంచి బి.అఖిల్, కేయూ డిగ్రీ కాలేజీ నుంచి ఎస్.నితిన్, బి.అఖిల్, మణుగూరు



టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎ.భానుప్రకాష్; అదేవిధంగా (ఫ్రీ స్టైల్ మహిళా) రేసింగ్ జట్టులో కొత్తగూడెం టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎస్ మహేశ్వరి, కె.సంతోషి, ఈ.వెన్నల, కె.రేణుక, హన్మకొండ కిట్స్ కాలేజీ నుంచి జె.మాధూరి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి షైక్ రెహన్, వరంగల్ వెస్ట్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ నుంచి కె. ఓంప్రశ్శాంతి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి పి.రమ్య, అదేవిధంగా రేస్లింగ్ గ్రేకో రోమన్ (పురుషుల) పోటీలలో హన్మకొండ న్యూసైన్స్ డిగ్రీ కాలేజీ నుంచి సిహెచ్. ప్రియతమ్, వాగ్దేవి డిగ్రీ కాలేజినుంచి కె.అఖిల్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి సయ్యద్ ముబీ న్, విశ్వవిద్యాలయ వ్యాయామ కళ్ళాశాల నుంచి జి.తిరుపతి, ఎస్.వినయ్‌కుమార్, మహబూబాబాద్ శ్రీకేవిఎస్ డిగ్రీ కాలేజీ నుంచి ఎ.వినోద్ ఉన్నారు. వీరికి మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల పీడీ పి.లక్ష్మీపతి వ్యవహరిస్తారని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు వీరిని అభినందించారు.

## జాతీయ సాహస శిబిరానికి వాలంటీర్ల ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :

ఈనెల 23నుంచి జనవరి 1వ తేదీల మధ్య హిమాచల్ ప్రదేశ్, ధర్మశాలలో నిర్వహించు జాతీయ సాహస శిబిరానికి కేయూ నుంచి పది మంది జాతీయ సేవా పథకం వాలంటీర్ (5గురు బాలురు, 5గురు బాలికలు)లను శనివారం జరిగిన ఎంపిక ప్రక్రియలో 150మంది వాలంటీర్ల నుంచి వీరిని ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని భారత ప్రభుత్వ కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఠాకూర్ గీత విచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, సిహెచ్.ప్రసన్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున ముదిరాజ్‌ని అసెంబ్లీకి పంపండి

**-ఏఐఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి**

ప్రభాతవార్త-బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసిపిఐయు అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ గడ్డం నాగార్జున ముదిరాజ్ కెమెరా గుర్తుకు ఓటు వేసి ప్రజలు గెలిపించాని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ ఏనుగుల గడ్డ, గుడిబాండల్, టైలర్ స్ట్రీట్, కుమర్‌పల్లి, డబ్బల్ ఏరియాలలో డోర్ టూ డోర్ ప్రచారం చుశారు. ఈ కార్యక్రమంలో మాస్ సావిత్రి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలు పూర్తిగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి అని కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు అని కాజీపేట రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే, కాజీపేట ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నది అని కాకతీయ యూనివర్సిటీ, నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధులు అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యం అని వలస వచ్చి వేలాది మంది అసంఘటిత రంగంలో, భవన నిర్మణ రంగంలో, అడ్డా



కూలీలుగా మారి దినం దినం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరు కిరాయి ఇండ్లలో ఉండి అద్దె చెల్లించలేక చాలిచాలని జీవితాలు గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎంసిపిఐయు ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం నాగార్జున ముదిరాజ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి, పార్టీ సభ్యులు జూలూరి ఇందూ, శేఖర్, గడ్డం సుధారాణి, ఎస్‌కే సదానందం, సంధ్య, సుశీల, పొలబోయిన రాజు, జవాజీ బబుల్, గడ్డం బాలకృష్ణ, గడ్డం కోమల తదితరులు పాల్గొన్నారు.

## శారద విద్యాలయంలో మాక్ పోలింగ్



పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శారద విద్యాలయంలో మాక్ పోలింగ్ శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు నాయకులుగా నిలబడగా మిగతా విద్యార్థులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్రపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. యువ ఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయపడుతుంది అని అన్నారు. నేడు మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత యువత మీద ఉందని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని దేశాభివృద్ధికి పాటుబడే నాయకులను ఎన్నుకోవాలని అవకాశం వస్తే మీరు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చి అవినీతిమయమైన వ్యవస్థను మార్చాలని స్వార్థం రాజకీయ నాయకులను స్వస్తివాచకం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి దళితఫెడరేషన్ మద్దతు

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటిచేస్తున్న అభ్యర్థికి రేవూరి ప్రకాష్‌రెడ్డికి తన సంపూర్ణ మద్దతు అంటుందని ఆలిండియా దళిత్‌రైట్స్ ఫెడరేషన్ ప్రకటించింది. శనివారం సాయంత్రం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోకినపల్లి జ్ఞానసాగర్, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాజు మాట్లాడుతూ రాష్ట్రం కేసిఆర్ నియంత పోకడలను అనిచివేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్పా మిగతా ఏ ప్రభుత్వం దేశ అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడలేదని మండిపడ్డారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులను కంపెనీలను తామే తెచ్చామంటూ చెప్పుకుంటున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రాక్షస పాలన అంతమొందించాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్‌కు అండగా నిలవండి

**-పరకాలలో పలు వార్డులలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి**

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త



గడిచిన పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మంచి చేస్తున్న పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా నిలవాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని 21, 9వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు జ్యోతికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల అభివృద్దే మా అభిమతమని..పరకాల నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు శ్రయశక్తుల కృషి చేస్తామన్నారు. 2014కు ముందు, తర్వాత ఎలా ఉందో ప్రజలు ఒకసారి మనస్సుపెట్టి ఆలోచించి చూడాలని కోరారు. పరకాల పట్టణం దశదిశగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. గతంలో పట్టణవాసులు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పరిష్కరించమన్నారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి వస్తున్న వారి పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

పోలింగ్ శాతం పెంచే చర్యల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించింది 30న జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా అమల్లోకి తెచ్చింది. ఎన్నికలలో ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా జర్నలిస్ట్‌లు కూడా విధి నిర్వాహణలో ఉంటున్నందున వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించింది. సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్, జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మెండు రవీందర్‌కు పరకాలలో ఓటు ఉంది. వరంగల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ జారీ చేశారు. శనివారం పరకాల సహాయ రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.



## కుంకుమేశ్వరాలయంలో అన్నదానం

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త



పరకాల పట్టణంలో ప్రసిద్ధి శ్రీకుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆకాశ దిపోత్సవం, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయ పూజారి కోమాళ్ళపల్లి సంపత్‌కుమార్‌శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసం నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నదానం అల్పాహార దాత గోరంటల రాజ్యలక్ష్మి- శంకర్‌లింగం దంపతులు భక్తులకు అందించారు. వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

## గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన
గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం



**మోటకొండూర్,నవంబర్ 25, ప్రభాతవార్త:**
మోటకొండూర్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీనాయకులు శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడపకు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, సిరిబోయిన నర్సింగ్ యాదవ్, అనంతుల జంగారెడ్డి, బొబ్బల బుచ్చిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు బొలగాని, నాగమణి, బొట్ల నరసింహ, బొట్ల శ్రీనివాస్, బొట్ట కృష్ణ, ఉప్పలయ్య, వడ్డబోయిన శ్రీనివాస్, వీర నరసింహ, బోట్ల ప్రశాంత్, మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రిని సన్మానించిన దండు నరేష్



**భువనగిరి ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదాద్రి జిల్లాకి విచ్చేసిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్‌ను ఐఎన్టియుసి భువనగిరి పట్టణ అధ్యక్షులు దండు నరేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శివకుమార్ నాయకత్వ స్ఫూర్తితో తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కతాటిపై పనిచేసి పార్టీని విజయం వైపు తీసుకొస్తున్నారని నరేష్ తెలిపారు.

## సోదరుని గెలుపుకై సోదరీమనుల విస్తృత ప్రచారం

**వలిగొండ, ప్రభాతవార్త :**
భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోదరీమనులు విజయలక్ష్మి, ఝాన్సీలక్ష్మి, అవనిజలు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని మొగిలిపాక గ్రామంలో గడపగడపకు తిరిగి తమ సోదరుడు అయిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని, చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తమ సోదరుడు స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించి ఆదుకుంటాడని అన్నారు. అదేవిధంగా మండలంలోని నాగారం గ్రామంలో కుంభం గెలుపుకై బైక్ ర్యాలీ నిర్వహించారు. రెడ్లరేపాక గ్రామంలో గుర్రం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రచారం నిర్వహించారు. ఆరూర్‌లో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి, కుంభం గెలుపుకై ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ప్రతి గ్రామంలో కుంభం గెలుపుకై బూత్ స్థాయి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, కుంభం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావు రోడ్డు షోకు బయలు దేరిన తుర్కపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో నిర్వహిస్తున్న మంత్రి హరీష్ రావు రోడ్ షోకు మండల నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
యాదగిరిగుట్ట సరిహద్దు ప్రాంతాల్లో ఎలక్షన్ కోడ్ నిబంధనల దృష్ట్యా ఎన్నికల అధికారులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల ఎఫ్ఎస్‌టీ -2, ఆర్ఏవో ఎం.నరసింహారావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కూడళ్లల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులను పలు ప్రశ్నలు అడిగుతూ ఆరా తీశారు. ప్రజలందరూ ఎలక్షన్‌కోడ్ నియమాలను అనుసరించాలని, రాజకీయ నాయకులు అధికారులకు సహకరించాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రానంద దాయకంగా మత్స్యగిరిశుని కళ్యాణం



**వలిగొండ, ప్రభాతవార్త :**
మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మత్స్యగిరిశుని కళ్యాణం భక్తులకు నేత్రనంద దాయకంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణానికి భక్తుల సౌకర్యార్థం నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథరామానుజాజీయర్ స్వామి ప్రత్యేక్ష పర్యవేక్షణలో దేవస్థాన అర్చకుల వేదమంత్రోచ్చరణాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఆలయ కార్యనిర్వహణాధికారి సల్యాద్రి మోహన్‌బాబు అందజేశారు. వేలాది భక్తుల సమక్షంలో ముత్యాల పందిరిలో రంగు రంగుల పూలతో అలంకరించిన మండపంలో స్వామి, అమ్మవార్లకు కళ్యాణాన్ని నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సహాయ కమీషనర్ మహేందర్‌కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ నిర్వహణను పర్యవేక్షించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్, నూతి రమేష్ రాజు, భక్తులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నేడు భువనగిరికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాక

రాయగిరిలో బీజేపీ సకల జనుల సంకల్ప సభ



**భువనగిరి ప్రభాతవార్త:**
తెలంగాణలో జరుగుతున్న జనరల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ సా ఆదివారం భువనగిరికి రానున్నారు. రాయగిరిలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మధ్యాహ్నాం ఒంటిగటకు పాల్గొని ప్రసంగించనున్నారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్‌లో రానున్నారు. పట్టణ శివారులోని స్పిన్నింగ్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుండి రోడ్డు మార్గాన బుల్లెట్ ప్రూఫ్ కారులో నాలుగు కిలోమీటర్ల దూరంలో బహిరంగ సభాస్థలికి చేరుకుంటారు. అమిత్ షా వెంట కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, జాతీయ పార్టీ నాయకులు, రాష్ట్ర నాయకులు రానున్నారు. బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి కోరారు.

## గట్టు తేజస్వి నిఖిల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్, గంధమల్ల, వీరారెడ్డిపల్లి, ములకలపల్లి గ్రామాల నుండి సుమారు 300 మంది, రాజాపేట మండలం రేణుకుంట గ్రామం నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి తుర్కపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా లోకకల్యాణార్థం అనుబంధ ఆలయం శివాలయం నందు నిర్వహించచున్న శ్రీశత చండి హోమం మూడవరోజు ఉదయం స్థాపిత పూజలు, చండి పారాయణం, చండి హోమము, సాయంత్రం జపములు, హోమము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము నందు అనువంశిక ధర్మ కర్త, ఉప కార్యనిర్వహణాధికారి, ఆలయ పేష్కార్, పర్యవేక్షకులు, మతపర సిబ్బంది పాల్గొన్నారు.



## రఘునాథపురం వెంకటేశ్వర ఆలయంలో కార్తీక వనభోజనాలు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసం శక్లుపక్షం శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం ఆలయ ఆవరణంలో ఉసిరి చెట్టు వద్ద సామూహిక కార్తీక మాసం వనభోజనాలను ఏర్పాటు చేశారు. ముందుగా ఉసిరి చెట్టు వద్ద కార్తీక దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం భజనలు హరే రామ సంకీర్తన ఘనంగా నిర్వహించారు. అనంతరం భజన మండలి భక్త బృందం సభ్యులు అయ్యప్ప స్వాములు, భక్తులు సామూహిక వనభోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం అయ్యప్ప మాలధారణ స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ప్రదర్శనలు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బొమ్మలరామారం మండలానికి మంత్రి హరీష్ రావు సత్యవతి రాథోడ్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్దులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్ర గోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్దులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, బిల్లకుదురు రాజు, ఎర్రగోకుల కృష్ణ, సకినాల ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, గజ్జల రాజు,కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు పాల్గొన్నారు.



## తమ పాఠశాలలోనే యూనిఫామ్ కొనలేదని విద్యార్థులను బయటకి పంపిన హెచ్ఎం

### డిఈఓ, ఎంఈఓలకు ఫిర్యాదు చేసిన పేరెంట్స్

రాజాపేట ప్రభాతవార్త: తమ పాఠశాలలోనే ప్రకటించిన అధిక ధరకు యూనిఫామ్ కొనాలని సతాయిస్తూ శనివారం ఇద్దరు విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు మానవత్వం లేకుండా బయటకు పంపారు. పిల్లల పేరెంట్స్ డీఈఓ, ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విలేకరులకు వివరాలు తెలుపుతూ ఫిర్యాదు చేశారు. తమ పాఠశాలలోనే యూనిఫామ్ అమ్ముతున్నామని, అధికారుల సహకారంతోనే వస్త్ర వ్యాపారం చేస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు చెప్పినట్లు బాధిత పేరెంట్స్ తెలిపారు. అత్యధిక డబ్బులు యూనిఫామ్‌కు చెల్లించాలని తమ పాఠశాలలోనే విక్రయిస్తున్న యూనిఫామ్ మాత్రమే కొనాలని బెదిరిస్తున్నట్లు ఆమె చెప్పారు. చర్యలు తీసుకోవాలని కోరారు. పాంటిస్సోరి యాజమాన్యం గత రెండు సంవత్సరాల నుండి ఇష్టం వచ్చినట్లుగా నిబంధనలకు విరుద్ధంగా చదువుపై శ్రద్ధ చూపకుండా కేవలం ధనార్జన లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులకు టార్గెట్ పెడుతూ పేరెంట్స్ విద్యార్థులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేరెంట్స్ చెప్పారు. అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, ఫిర్యాదులు, విన్నపాలు చేపట్టినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించకపోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై వివరాల కోసం ప్రయత్నించగా యాజమాన్యం ప్రధానోపాధ్యాయురాలు అందుబాటులో లేరు.



## దాయం రాజిరెడ్డి చేసిన పోరాటం మరువలేనిది



తుంగతుర్తి, నవంబర్ 25 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధులు దాయం రాజిరెడ్డి పోరాటం మరువలేనిదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాయం విక్రంరెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు, మాజీ జడ్పీటిసి మురగండ్ల లక్ష్మయ్యలు పేర్కొన్నారు. నేడు వెంపటి గ్రామంలో దాయం రాజిరెడ్డి 45వ వర్ధంతి కార్యక్రమం న్యాయవాది గూగులోతు రాజారాం అధ్యక్షత వహించగా రాజిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి, లక్ష్మయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దాయం రాజిరెడ్డి కమాండర్ దళ్ కమాండర్‌గా విసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు రాజిరెడ్డి అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలన్నారు. తుంగతుర్తి వెంపటి రోడ్డుకు ఆయన పేరు పెట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మనవరాలు ఝాన్సీరాజిరెడ్డి న్యాయవాది, నాయకులు గుగులోతు రాజారాంలు మాట్లాడుతూ రాజిరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో దళ్ కమాండర్‌గా నిజాం రజాకార్ల అరాచకాలను తిప్పికొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తొట్ల ప్రభాకర్, ఏఐటియుసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, టిఆర్ఎస్ నాయకులు సాయిలు, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, మాజీ ఎంపిటిసి యాదగిరి, ఉపసర్పంచ్ బాషబోయిన వెంకన్న, సిపిఐఎం నాయకులు విష్ణుమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, గుండగాని అంజయ్య, మల్లేపేనేత, శ్రీనివాస్, అంబేద్కర్, పెద్దముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి : గాదరి కమల

శాలిగౌరారం 25 ప్రభాతవార్త: తుంగతుర్తి శాసన సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ సతీమణి గాదరి కమల వల్లాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ ఈవిఎంలో 3వ వరుసలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. 60 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 10 సంవత్సరాల్లో అభివృద్ధిని చేసి చూపించిన ఎమ్మెల్యేకు ఓటు వేయాలని కోరారు. కెసిఆర్ మరొకసారి ముఖ్యమంత్రిని చేసి అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఏ మాత్రం కూడా జరగలేదని కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ 60 ఏళ్లు వెనక్కి వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, వైస్ ఎంపిపి కందుల అనిత, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## గాదరి కిషోర్ గెలుపును కాంక్షిస్తూ విస్తృతప్రచారం



మోత్కూరు ప్రభాతవార్త: 6వ బూత్ కన్వీనర్ మొరిగాల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మోత్కూర్ మున్సిపాలిటీకి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనుల గురించి, అలాగే నవంబర్ 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకురాలు పసల విజయ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కనుకు రాజు, మోత్కూర్ మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యక్షులు మొరిగాల శ్రీను, చుక్క అశోక్, వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు రాము, సాయిని మంగమ్మ, కూరెళ్ల సురేష్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుభవమున్న గాదరి కిషోర్ కుమార్‌కు అవకాశం ఇవ్వండి



మోత్కూరు ప్రభాతవార్త: తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌కు నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అనుభవం ఉన్నందున మరోసారి అవకాశం ఇచ్చి అభివృద్ధి చేసుకుందామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపి రెడ్డి మెగా రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీ నరసింహా రెడ్డి అన్నారు. శనివారం మోత్కూర్ మున్సిపాలిటీ కొండాపురం జాను చెట్ల బాయి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెండు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం మురికి కాలువ నిర్మాణం పూర్తియిందని, ఇంకా పెండింగ్‌లో ఉండవలసినవి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పూర్తి చేయిస్తామని వారు హామీ ఇచ్చారు. చామ చెట్ల బావి నుండి కొండాపురం వరకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టే విధంగా ఎమ్మెల్యేచే హామీ తీసుకున్నామని, గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దబెటి విజయ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లల రాము, బాలగాని శీను, మన్నె మల్లయ్య, ఘన గాని శ్రీశైలం, మర్రి వెంకన్న, దబ్బటి సోమ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరి స్కూల్‌లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి స్కూల్‌లో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులలోకి వెళ్లి విద్యాబోధన నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వేషధారణతో అందంగా అలంకరించుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప్పుల మనస్విని ఒకటవ, రెండవ తరగతి తెలుగు చక్కగా బోధించడంతో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. సాయంత్రం ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తమ అనుభవాలను తెలిపారు. సంతోషంగా ఉందన్నారు. మనస్వినికి ప్రత్యేకంగా బహుమతి అందజేసి అభినందించారు.

# బిజెపి కాంగ్రెస్‌లది కుర్చీల కొట్లాట



**-బిఆర్ఎస్‌ది అభివృద్ధి తండ్లాట**

**-అధికారంలోకి రాగానే నెక్కొండను మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ చేద్దాం -మంత్రి హరీష్‌రావు**



**నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త**

బిజెపి, కాంగ్రెస్‌లది కుర్చీల కోసం కొట్లాల అని కాని బిఆర్ఎస్ ది మాత్రం ప్రజాభివృద్ధి తండ్లాట అని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గం నెక్కొండలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడుతూ మన మీటింగులకేమో ఇసుకేస్తే రాలనంత జనం వస్తుండ్రు. రాని సీఎం పదవి కోసం కాంగ్రెస్‌లో కొట్లాట చూస్తున్నామన్నారు. కరోనా కాలంలో మన దగ్గర పైసలు లేక రైతు బంధు కుదరదని అధికారులు చెప్పిండ్రు. కాని కేసిఆర్ ఒప్పుకోలే. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు బంద్ పెట్టి అయినా సరే రైతులకు రైతుబంధు పెట్టాలని కరాఖండిగీ చెప్పిండు. మన ఇంటోడు కేసిఆర్ కావాలా? లేక మరక పడ్డోడు రేవంత్‌రెడ్డి కావాలా? అన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన బీఆర్ఎస్ కావాలా? ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాల్నా? కేసిఆర్‌ని శాసించేది. మీదరు. బీఆర్ఎస్ పార్టీని నడిపేది మీదు. రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డిలను ఢిల్లీలో ఉండే బాసులు నడిపిస్తారు. మా కమాండ్‌తో నడిచే కేసిఆర్ కావాలా? ఢిల్లీ రిమోట్‌తో నడిచే కాంగ్రెస్, బిజెపిలు కావాలా? తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పంటలు పండిందా లేదా? కర్ణాటక గెలిచినంక కాంగ్రెసోళ్లు ఒడ్డున పడ్డారు. ఇప్పుడు సమస్య వచ్చి ఎవరిని అడగాలో తెలియక అక్కడోళ్లు పరేషన్ అవుతున్నారన్నారు. మొన్నటి వరకు మోడల్ అని చెప్పి ఇప్పుడు మాట మార్చిండ్రు కాంగ్రెస్ లీడర్లు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ 10 హెచ్‌పీ మోటర్ అంటడు. ఆయనకు దమాక్ ఉందా అసలన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి రిస్క్‌లో పడొద్దు తర్వాత మమ్మల్ని అడగొద్దన్నారు. రిస్కు వద్దు కారుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రతి రైతుకు ఏడాదికి 15వేలు ఇస్తాం అంటుంది. కాని కేసిఆర్ ఎకరాకు 16వేలు ఇస్తా అన్నడు. ఎన్నికల కమీషన్ రైతుబంధు నిధుల విడుదలకు అనుమతినచ్చింది. సోమవారం పొద్దున చాయ్ తాగే వరకు మీ ఫోన్లు టింగు టింగుమంటాయన్నారు. దేవుడు మన తరుపున ఉన్నాడు. రైతులకు డబ్బు ఇవ్వడం న్యాయమేనని దీవించిండు. ఎస్టీలకు పదిశాతం రిజర్వేషన్లు, తండాలు గ్రామపంచాయతీలు నల్లాల ద్వారా నీళ్లు రోడ్డు వేయించినం, రైతుబుందుకు ఇచ్చినట్లు రుణమాఫికి కూడా అనుమతి ఇస్తే అది కూడా చేసేస్తాం. ఒకవేళ అనుమతి రాకపోతే మల్లి వచ్చేది కేసిఆర్ కాబట్టి వడ్డీతో కలిపి మాఫీ చేస్తామన్నారు. రైతుబంధు కింద ఇప్పటి వరకు 80వేల కోట్లు ఇచ్చాం. అలాంటిది మిగిళిన రుణమాఫి నాలుగు వేల కోట్లు ఇవ్వలేమా అన్నారు. ఇళ్ల జాగాలు లేని వారికి జాగ ఇచ్చి ఇల్లు కూడా కట్టిస్తామని హామి ఇస్తున్నామన్నారు. కరోనా వల్ల కొంత ఇబ్బంది ఏర్పడింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మళ సీతారామన్ మొన్న వచ్చి క్లారిటీ ఇచ్చిందన్నారు. బోరుబావుల కాడ మీటర్లు పెట్టలేదని, 28వేల కోట్లు ఆపేసినామాని స్పష్టం చేసింది. కేసిఆర్ 28వేల కోట్లు వదులుకున్నాడు కాని మోటర్లకు మీటర్లు పెట్టలేదన్నారు. గొంతులో ప్రాణం ఉండగా రైతులకు మీటర్లు పెట్టనివ్వనని తెగేసి చెప్పిన కేసిఆర్‌ను మనం కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ మార్పు కావాలి అంటున్నారు. ఏ మార్పు కావాలి రెండు వేల ఫించన్‌ను 200 చేస్తారా? 24గంటల కరెంటు తీసి మూడు గంటలు కరెంటు ఇస్తారా. ఈ మార్పు మనకు కావాలా. నాడు బొంబాయికి వలుసలు ఉండేవి, నేడు ముంబాయి ఛత్తీస్‌ఘడ్ నుంచి నాట్లు వేస్తున్నారు. ఇది అసలు సిసలు కేసిఆర్ తెచ్చిన మార్పులన్నారు. గిరిజనులు అడిగినవన్ని చేసినాం. ఇక ఒక్కటి బాకీ ఉన్నామన్నారు. ఈ సారి బీఆర్ఎస్ గెలిస్తే గిరిజన బందు ఇచ్చికాపాడుకుంటాం. తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ పేకాట క్లబ్బులు బందు చేసిండు. గతంలో పేకాట వళ్ల ఎన్నో సంసారాలు కరాబు అయ్యాయన్నారు. కాంగ్రెస్ మళ్లీ వస్తే గల్లీకో పోకాట క్లబ్బు తెచ్చి మహిళల పుస్తెలతాడు తెంపుతుంది. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు వారి సొంత రాష్ట్రాల్లో గెలిచింది. కేవలం రెండు సీట్లే వారు వచ్చి మనల్ని మోసం చేయాలని చూస్తే మనం మోసపోదామా? సొంత రాష్ట్రంలో ప్రజలు బండకేసి కొట్టిండ్రు, మీరు పనికిరారని అక్కడి ప్రజలు తరిమేసిండ్రు. ప్రజలే హైకమాండ్ అనుకొని కేసిఆర్ పనిచేస్తుండు. ఒక్కసారి అని కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం. మొత్తం తెలంగాణ జిల్లా కేంద్రంలో కాకుండా మెడికల్ కాలేజి ఉన్నది కేవలం నర్సంపేటలోనే అన్నారు. నర్సంపేటలో బిఆర్ఎస్ గెలువంగానే నెక్కొండను మున్సిపాలిటీగా జీవో జారి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్‌నబి, సంగని సూరయ్య, కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, గుంటుక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 23వ మండల పూజ మహోత్సవం

**నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 10వ రోజు కొనసాగిస్తూ దాతలుగా అజ్మీరా కార్తీక్ స్పందన, గట్ల సాయిరాం నవ్యశ్రీ, కుప్ప సంతోష్ కుమార్ శ్రీలేఖల కుమారుడు విష్ణు, గట్టు రమేష్ ధనలక్ష్మి, కొణతం శ్రీనివాస్ రెడ్డి, అనితలు పెళ్లిరోజు, జన్మదిన శుభాకాంక్షల సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు జరపగా నైవేద్యం సమర్పించి మాలధర స్వాములకు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎలక్షన్ పర్వదిన సందర్భంగా భక్తులు మాలధర స్వాములు తక్కువ సంఖ్యలో ఉన్నారు. తదుపరి మాల సమయం ఉంటుంది. 41 రోజు దీక్ష భక్తులు అధిక సంఖ్యలో మాల ధరించి ఆలయాన్ని సర్వశింప చేయాలని కోరుతూ సోమవారం కార్తీక పౌర్ణమి రోజు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు దంపతులు కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ఆలయ పుర:నిర్మాణానికి ప్రతి ఒక్క భక్తులు తమ వంతు అనేక విధాలుగా సహకరిస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాలని ఆలయ మహా అన్నదానంలో నైవేద్యం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, భూపతి రాజశేఖర్, కాట రఘు, కొల్లూరు లక్ష్మినారాయణ, ఆలయ అర్చకులు దేవిష్ మిశ్రా, తివారి సాహు, గురుస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ గుమస్తాలు, వంటశాల గోపి లక్ష్మి బృందం దేశి రాము, పూల శ్రీధర్, మాలాదర స్వాములు, దాతలు బంధుమిత్రులు, నర్సంపేట పలు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు బంధు పథకానికి ఓకే చెప్పిన ఈసీ



**-సంబరాల్లో మునిగిన నర్సంపేట ప్రజలు**

**నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

రైతు బంధు పథకముకు ఈసి ఓకే చెప్పారని నర్సంపేట నియోకవర్గ ప్రజలు సంబరాల్లో మునిగారని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తెలిపారు. శనివారం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కొరకు ముమ్మరంగా 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినటువంటి పనులను వివరిస్తూ, రైతుల పట్ల కేసీఆర్ మనసున పుట్టిన టువంటి ఆలోచన రైతు బంధు పథకం. అటువంటి పథకమును అడ్డుకొని కాంగ్రెస్ నాయకులు చేసినటువంటి ఫిర్యదు మేరకు ఎలక్షన్ కమిషన్‌తో రైతుల యొక్క బాధలను వివరించి అట్టి ఆర్థిక సహాయం రైతులకు మనం చేయడం అది మన బాధ్యత అని తెలుపగా ఎలక్షన్ కమిషన్ రైతు బంధును విడుదల చేసిన క్రమంలో కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని నర్సంపేటకు తీసుకుని వచ్చినటువంటి అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లో నాలుగవ నంబరు గుర్తుపై ఏ విధంగా ఓట్ చేయాలో వార్డులోని ప్రజలకు గడపగడకు తిరిగి వివరంచి సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం కౌన్సిలర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, చల్ల కరుణాకర్, దోనాల రవి, నాడెం ఇందిరా, కొమ్మ స్వరూప, ఇనిగాల పద్మ, కందిమల్ల వెంకటలక్ష్మి, ఇప్ప పద్మ, కుక్కల మల్లయ్య, మానగాని చంద్రమౌళి, వల్లాల జనారథన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, నాడెం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, అశోక్, అకాస్, రాజేందర్, సాయి, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలి



**దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీజీతండా గ్రామం నుండి. వివిధ పార్టీలకు చెందిన పలువురు పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ మంగమ్మ, నాయకులు రమేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రాంధన్, రవి, సల్మాన్, సరియా, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో విద్యార్థినీలకు అవగాహనా సదస్సు

**చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**



జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని కేజీబీవీలో రుతుస్రావం- పరిశుభ్రత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డీ విద్యార్థినీలు మాట్లాడుతూ రుతుస్రావం అనేది ఒక సహజ సిద్దమైన శరీర లక్షణం ఈ విషయంలో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు ఆహార నియమాలు పాటించాలో అవగాహన కల్పించారు. అలాగే శానిటరీ ప్యాడ్స్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాషింగ్ యొక్క ప్రాముఖ్యత ఆ సమయంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ పీవో అశ్విన్‌కుమార్, పాఠశాల సీఆర్‌టీ ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, సుజాత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి జగన్నాయక్

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

**పార్టీ కండువా కప్పిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి**



**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :** బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పోరిక జగన్నాయక్, బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్‌లు శనివారం రాత్రి టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో సుమారు 30 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా, గిరిజన కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రిగా విధులు నిర్వహించి ఈ ప్రాంతంలో మంచి పేరున్న నాయకుడిగా ఉన్న జగన్నాయక్ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు. ఈ క్రమంలో ములుగు బిజెపిలో చేరిన జగన్నాయక్ తిరిగి ఆ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే ములుగు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ములుగులో సీతక్కను గెలిపించుకోవాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో న్యాయవాది ఒరుగంటి రాజేందర్, నాయకులు తోట రాజేందర్, కంచం రాజయ్య, తోట మధూకర్, ఇండ్ల శంకర్, మల్లంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ ఇంచార్జీ రవళి రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

**అనంతగిరి ప్రభాతవార్త:** తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం 34వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. శనివారం కోదాడ వాస్తవ్యులు అమరనాయిని శేషగిరిరావు దాతలుగా వ్యవహరించారు. సుమారుగా 160 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంఏల ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పాలిక నరసింహారావు, గాదం శ్రీను, దేగ హనుమంతు, సతీష్, ఆశీర్వాదం, బాలకృష్ణ, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం రవీందర్ రెడ్డి వర్ధంతి

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల ప్రథమ ఎంపిపి గడ్డం రవీందర్ రెడ్డి 2వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ న్యాత విజయ్ జార్జ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డం రవీందర్ రెడ్డి సమాజంలో సాంఘిక అసమానతలు లేకుండా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ధన బలం లేకున్నా జన బలంతో సమాజంలో ముందుకు సాగారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే రవీందర్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు కొండ లక్ష్మణ్ గౌడ్, లింగంపల్లి బాబు, గౌతం రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మల్యాల గంగ నర్సయ్య, గడ్డం రవీందర్ రెడ్డి, కుమ్మరి దయాకర్, గోగుల బాబు, ముస్కు పద్మ మల్లారెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఇసాక్ తదితరులున్నారు.

# అడవుల్లో ఎన్నెన్నో అందాలు..!

**-అభయారణ్యం చూడముచ్చటగా ఉంది**

**-వన్యప్రాణుల కేరింతలు ఎంతో అద్భుతం -అడవుల్లో నాలుగు గంటలు విహరిస్తూ పదేండ్ల ఆయుష్షు పెరిగిద్దని సైంటిస్టుల సూచనలు**





**మేడారం, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలోని అడవుల్లో ఎన్నెన్నో అందాలున్నాయని అడవులను చూసేందుకు రెండు కళ్ళు చాలవని పర్యాటకులు అంటు న్నారు. హైదరాబాద్‌లోని స్వచ్ఛంద సంస్థ ఓ ప్రైవేటు హై స్కూల్‌కు చెందిన పరిశోధక విద్యార్థులు తాడ్వాయి అడవులను సందర్శి ంచారు. మూడు రోజులుగా తాడ్వాయి వన కుటీరాలు, దామరవాయిలోని రాకాసిగుహలు, కొండపర్తిలోని బ్యాక్‌బెర్రీ, జలగలంఛలోని అర్ని, మేడారంలోని సమీపంలోని కొండ్రేటి వాగు ఏరియాలు సందర్శించారు. తాడ్వాయి వన్యప్రాణి విభాగం రేంజర్ చౌకత్ అలీ ఆధ్వ ర్యంలో ఈ ఏరియాలను పర్యాటక పరిశోధన విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తాము ఎంతో కాలంగా తాడ్వాయి అభయారణ్యాన్ని సందర్శించి పరిశీలించాలని అనుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పైన తెలిపిన ఏరియాలలో రకరకాల జంతువులు విహరిస్తున్నాయని, అబ్బుర పరిచే పచ్చికబయళ్ళు ఎంతో బాగుంటాయన్నారు. అంతేకాకుండా దామరవాయిలోని రాకాసి గుహలు ఆదిమానవుడు నివసించినట్లు ఆనవాళ్ళు చూశామన్నారు. ఇంత చరిత్ర ఆదిమానవులు పుట్టుకతోనే అడవుల్లో నివసించే వారని ఈ గుహలను చూస్తే రాతియుగంలో మానవులు సంచరించి రాతితో పనిముట్లు చేసినట్లుగా ఆనవాళ్ళు లభించాయన్నారు. అదేవిధంగా చింతలమోరి వద్ద వందలాది ఔషధ గుణాలు కల మొక్కలు చూశామన్నారు. ఈ ఔషధ గుణాల మొక్కలతో జీవ వైవిధ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. వైల్డ్ లైఫ్ డివిజన్ అధికారి రాహుల్‌కిషన్‌జాదవ్, అనుజ్ అగర్వాల్, డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు టూరిజం విద్యార్థులకు అడవుల్లోకి తీసుకుని వెళ్ళి వాటి ఆవశ్యకతపై వివరించినట్లు ఎఫ్ఆర్‌వో చౌకత్‌అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ స్కూల్ టీచర్లు రమాదేవి, ఉమారాణి, వందమంది విద్యార్థులు అటవి శాఖ అధికారులు లింగయ్యనాయక్, డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్, బీట్ అధికారి నవ్య, ఎస్‌హెచ్‌వో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, రాకేష్, సంపత్, మారం కుమార్, రమేష్, మారుపాక ఓదెలు, సురేందర్, అవినాష్, సరోత్తమ రెడ్డి, పూర్ణ చందర్, కుమార్, సల్ల ఒదిన్, ఇమ్రాన్, రాజలింగు, శంకర్, ఫయాజ్, సునీత, భారతి, అనితా, రజియా బేగం తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# కొబ్బరిబెల్లం పూజార్లకే చెందాలి

**-ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో ముందు ఉంచాం**

**-పూజార్ల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణ**

**-ఎండోమెంట్, ఎక్సైజ్ అధికారుల చేతివాటంతో అమ్మకాలు**

**-జాతర నిర్వహించేది పూజార్లు అయితే అమ్ముకుని లాభపడేది దళారులా ?**

**-ఐటిడిఏ పీవోను కలిస్తే కలెక్టర్‌ను సంప్రదించాలని తెలిపే**

**-చిలికి చిలికి గాలి వాన వలెనే మారుతున్న గొడవ**



**మేడారం, ప్రభాతవార్త :** భక్తులు, దేవతలకు మొక్కుల రూపంలో సమర్పించే కొబ్బరి బెల్లం పూజార్లకే చెందాలని పూజార్లు అంటున్నారు. ఈ విషయాన్ని గత ఏడాది లోనే జాతర సమీక్షలో మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయం ములుగు కలెక్టర్ పరిష్కరిస్తామని తెలి పార న్నారు. అయినప్పటికి తాము సమయమనం పాటించగా ఇదిగో, అదిగో అని కాలయపన చేశారని ఆరోపించారు. జాతర నిర్వహించేది సమ్మక్క సారలమ్మ పూజారులు అయితే ఇతర వాళ్ళకు కొబ్బరి బెల్లాన్ని ఏ విధంగా పాపులు నిర్వహిస్తారని ప్రశ్నించారు. చెట్టు పేరు చెప్పి కాయలను అమ్ముకున్న విధంగా ఈ వ్యవహారం మారిందన్నారు. మేడారానికి చెందిన కొందరు ఆదివాసీ గిరిజనులు ఇతర వాళ్లకు కలుపుకుని కొబ్బరి బెల్లాన్ని అమ్ముకుంటున్నారని పూజారులంతా ముక్తకంఠంతో తెలపగా చూద్దామని, పరిష్కరిస్తామని దేవాదాయ శాఖ ఈవో అన్నారన్నారు. ఎండోమెంట్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు తెరచాటున బెల్లానికి అనుమతులు ఇవ్వడం ఏ మాత్రం బాలేదన్నారు. పూజారుల సంఘాన్ని సంప్రదించకుండా ఏ విధంగా అనుమతులు ఇస్తారని దుయ్యబట్టారు. ఐటిడిఏ పీవోను సంప్రదిస్తే పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చామన్నారు. ములుగు సబ్ కలెక్టర్‌ను సంప్రదించామని తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సిద్ధబోయిన జనార్ధన్, అధ్యక్షుల సంఘం యాత్ అధ్యక్షుడు సిద్ధబోయిన కృష్ణ, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక కిరణ్, మరికొందరు గ్రామస్తులు ఉన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం బిజేపికి ఓటు వేయండి

**-ఆదరిస్తే భూపాలపల్లికి రైల్వేలైన్ ఏర్పాటుకు కృషి -ఆడబిడ్డగా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి -బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కీర్తిరెడ్డి**



**చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి కోసం బిజేపికి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజేపి అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లి, నైన్‌పాక గ్రామాలలో శనివారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, భారాస పార్టీలు దొందు దొందేనని ఎద్దేవా చేశారు. అవినీతి పార్టీలకు కాలం చెల్లిందని పేర్కొన్నారు. కుటుంబ పాలన ఇక రాష్ట్రంలో చెట్టబోదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజాసంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యంతో పాటు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులేనని చెప్పారు. తనను గెలిపిస్తే భూపాలపల్లికి రైల్వేలైన్ ఏర్పాటు చేస్తామని, అలాగే యువతకు ఉపాధి కల్పించే ఐటిఐ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భూపాలపల్లిని, నైన్‌పాక గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంట్లో ఉన్న అర్హులందరికీ ఫెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు వీరస్వామి, సంపత్, వివేక్, మహేష్‌బాబు, బుగులయ్య, కొమురయ్య, విజయ్, రమేష్, రవీందర్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు గొర్రె శశి, మహిళా అధ్యక్షురాలు వనక్క, సీనీయర్ నాయకులు చెక్క నరసయ్య, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, నాయకులు శ్రీపెల్లి అనిల్, రాజేష్, పిట్టల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చింతకానీ ఎంపిటీసీ

**కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని చింతకానీ ఎంపిటీసీ, బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడముల విజయ రెడ్డి శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాజయ్య, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, హజీజ్, చీమల వెంకటస్వామి, కొసరి భాస్కర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎంఆ్మర్ వార్షికోత్సవం



**మల్హార్‌రావు, నవంబర్ 25, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల కాపురం గ్రామంలో బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు క్యాంప్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా వివిధ స్థాయిలో సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ఉద్యోగుల సమిష్టి కృషితో లక్ష్యసాధన సాధించగలిగామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించడంలో కార్మికుల ఉద్యోగుల కృషి మరువలేనిదని అన్నారు. కార్మికుల ఉద్యోగుల మానసిక ఉత్సాహం కోసం నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్టు హెడ్ చంద్రమౌళి, మేనేజర్ మూర్తి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడ్డ మండల సభ

**మహాముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త**

కోరం లేక మండల సభ వాయిదా పడ్డట్లు మహాముత్తారం ఎంపిపి రత్నం సుబద్ర శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11:30 ఎంపిపి సుబద్ర అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 12గంటల వరకు సభ్యులు ఎవరూ హాజరుకాకపోవడంతో కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపపిఇ సుబద్ర ప్రకటించారు. తిరిగి సమావేశం ఏర్పాటు చేసే తేదీ తదుపరి తెలియజేయటం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి ఎంపిడిఓ పెద్ది ఆంజేయులు, తాసీల్దార్ డి.శ్రీనివాస్, యంపిఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- బిజెపి పార్టీ అభ్యర్థి వికాస్ రావు**



**చందుర్తి, ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి పార్టీ వేములవాడనియోజక వర్గ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండలంలోని అనంతపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట తదితర గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున వికాస్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజక వర్గంలోని అన్ని పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎవరో వచ్చి ఏదో చెప్పి మభ్య పెడితే ప్రజలు నమ్మవద్దని, మీ పిల్లల భవిష్యత్ కోసం బిజెపి బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వికాస్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.

## ఆది శ్రీనివాస్ గెలుపు కోసం ఆలయంలో పూజలు

**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల్లో విజయం సాధించాలని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం దామోదర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, నాయకులు నీరటి ప్రసాద్, వట్టి మల్ల రవి, వట్టిమల్ల మోహన్, సుతారి నారాయణ, పుల్కం ముత్తయ్య, మడిపల్లి సత్తయ్య, మడిపల్లి దేవయ్య, ఇటిక్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఓలపు రాజబాపు

**కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఓలపు రాజబాపు, యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్యలు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, గడ్డం కొమురయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, జియ్యారి మల్లేష్, బల్ల సమ్మయ్య, చిలువేరు రూపేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మహాముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తైనేని మధూకర్, బొడ్డు రాజు, గున్నాల మధూకర్‌లు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. వారివెంట పోలంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రాంనేని వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసిన ఎస్పీ రాహుల్‌హెగ్డే



**సూర్యాపేటక్రైం, నవంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం నందు ఎస్పీ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యం ఉందని, ప్రజాస్వామ్య బద్ధంగ జరుగుతున్న ఎన్నికల్లో పౌరులు ప్రతి ఒక్కరు బాద్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎస్.వి ఇంజనీరింగ్ కాలేజీలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్స్ పరిశీలన



**సూర్యాపేట, ప్రభాతవార్త:** ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది, పీఓ ఏపిఓ, ఓపిఓ, సూక్ష్మ పరిశీలకుల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి పరిశీలించారు. ఉద్యోగులు వినియోగించుకుంటున్న ఓటు హక్కు సరళిని వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. పెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాట్ల గురించి ఆర్డీవో వీర బ్రహ్మాచారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, చివ్వెంల తాసిల్దార్ రంగారావు, ఎలక్షన్ సూపరిడెంట్ శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్



**భువనగిరి ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం పోలీస్ అబ్జర్వర్ విపుల్ కుమార్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వలిగొండ మండలం సంగెం 221, 223 నెంబరు పోలింగ్ కేంద్రాలను, గోకారం 227 పోలింగ్ కేంద్రాన్ని, వలిగొండలోని 250, 251, 252, 255, 256 నెంబరు పోలింగ్ కేంద్రాలను, పోచంపల్లి మండలంలోని కప్రాయిపల్లి 149 నెంబరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కప్రాయిపల్లి గ్రామస్థులతో ఆయన మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వలిగొండ, పోచంపల్లి పోలీస్ స్టేషన్‌లను సందర్శించి ఎన్నికల దృష్ట్యా మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త :** ఈవిఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే పోలింగ్ అధికారులకు సూచించారు. శనివారం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వెన్నెల ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హై స్కూల్‌లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నిర్వహించిన రెండవ విడత శిక్షణా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. ఈవిఎం యంత్రాల పట్ల, పోలింగ్ మెటీరియల్ పట్ల పూర్తి అవగాహన పొందాలని సూచించారు. 29వ తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్, ఫామ్స్, ఈవిఎం యంత్రాలను తీసుకోవాలని, ఈవిఎం యంత్రాల సీల్ ట్యాగ్స్, వివి ప్యాట్లలో పేపర్ లోడ్, అడ్రస్ ట్యాగ్స్ సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తరువాత పోలింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారికి పోలింగ్ నిబంధనలు తెలియపరచాలని అన్నారు. 30వ తేదీ పోలింగ్ రోజు ఉదయమే పోలింగ్‌కు 90 నిమిషాల ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షములో మాక్ పోల్ నిర్వహించి అనంతరం అసలు పోలింగుకు సిద్ధం కావాలని, అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్లును మాత్రమే అనుమతించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీలో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. తన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలని, పూర్తి అప్రమత్తతతో విధులు పూర్తి చెయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలలో భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# యాదాద్రి జిల్లాలో డిసెంబర్ 30న జాతీయ లోక్ అదాలత్





### జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెల్లడి

**భువనగిరి ప్రభాతవార్త :** డిసెంబర్ 9వ తేదీ రెండవ శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను 30వ తేదీ శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.జయరాజు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, అన్ని సివిల్ సంబంధిత కేసులు, కోర్టుకు వరకు రాకుండా ఉన్న బ్యాంక్, టెలిఫోన్, చిట్ ఫండ్ బాకీ వివాదాలు ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా పరిష్కరించబడునని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సివిల్, క్రిమినల్ కేసులు మొత్తంగా 4888, బిఎస్ఎన్ఎల్‌కు సంబంధించి 421 కేసులు మొత్తంగా 5309 కేసులు పరిష్కారానికై గుర్తించటమైనదని, అన్ని కోర్టులకు ప్రత్యేకించి బెంచ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రి-సిట్టింగుల ద్వారా ఆయా కోర్టుల పరిధిలలో పరిష్కార చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని, పోలీసు యంత్రాంగం, న్యాయవాదులు కూడా ఈ లోక్ ఆదాలత్‌లకు సహకరిస్తున్నారని, ఎప్పటికప్పుడు జిల్లా వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తూ అధిక కేసుల పరిష్కారానికై అన్ని యంత్రాంగాల ద్వారా సహకారం తీసుకుంటూ కృషి చేస్తున్నట్లు ఇట్టి లోక్ అదాలతన ద్వారా సివిల్ కేసులు పరిష్కరించబడినట్లయితే కేసులలో కట్టిన కోర్టు రుసుము తిరిగి చెల్లించబడునని తెలిపారు. లోక్ అదాలత్‌లో పొందిన తీర్పు అప్పీలు లేను తీర్పును పొందవచ్చని, సమయం ఆదా అవుతుంది, సామరస్య పూర్వకంగా కేసుల పరిష్కారం తద్వారా సమిష్టి వాదం నెలకొని కుటుంబ, ఆర్థిక ప్రగతికి, మెరుగైన సమాజాభివృద్ధికి తోడ్పడవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు, ఇతరులు సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలని, మరింత సమాచారానికై భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ కోర్టుల ప్రాంగణములలో ఉన్న మండల న్యాయ సేవ సమితి కార్యలయాలను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు స్కూల్ అసిస్టెంట్ సస్పెండ్

### -ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి



భువనగిరి ప్రభాతవార్త: ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు బీబీనగర్ మండలం వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి.గాయత్రిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చచేశారు. రాయగిరిలోని విద్యా జ్యోతి హై స్కూల్‌లో జరుగుతున్న రెండవ విడుత ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి ఉదయం 9 గంటలకు హాజరు కావలసిఉండగా ఆమె 2 గంటలు ఆలస్యంగా శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆలస్యానికి కారణములు అడిగితే అల్ప కారణాలు తెలుపుతూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఆమె ఎన్నికల విధుల పట్ల బాధ్యతగా లేదని అట్టి ఉత్తర్వులలో పేర్కొంటూ సివిల్ సీర్వసెస్ రూల్స్ 1991 ప్రకారం నిబంధన 8లోని సబ్ రూల్ 1 ప్రకారం ఆమెను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో ముందు అనుమతి లేకుండా ఆమె హెడ్క్వార్టర్స్ దాటి వెళ్లరాదని, అట్టి ఉత్తర్వులలో పేర్కొన్నారు.